UNIVERSAL LIBRARY
OU_204972
UNIVERSAL LIBRARY

శ్రీ

# వైజయంతీవిలాసము

అను

# విప్రనారాయణచరిత్రము.

ఇది

## సారంగు-తమ్మయామాత్యునిచే

రచియింపఁబడి

శ్రీ రావుబహదూరు కందుకూరి వీరేశలింగముపంతులు

సరిచూడఁబడి

యస్. గున్నేశ్వరరావుబ్రదర్సువారికై పుస్తకములు
శ్రీచింతామణీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె
రాజమండ్రి.
1924

వేంకట్రామ
3993. మార్కెట్

దీనివెల అ 0—8—0 లు

# పీఠిక.

నీతిబోధక మగునీవైజయంతీవిలాసమును మిగుల మనోహర మగుశైలిని రచియించిన కవి సారంగు తమ్మయ్య. ఈతఁ డాపస్తంభ సూత్రుఁడు. భారద్వాజగోత్రుఁడు. నరసింహామంత్రి పుత్రుఁడు. సారంగు తమ్మయామాత్యపౌత్రుఁడు. నాలుగాశ్వాసముల పద్యకావ్యముగా రచియింపఁబడిన యీవైజయంతీవిలాసమునందు విప్రనారాయణుఁ డనెడి యాళ్వారుచరిత్రము మిగుల రమణీయముగా వర్ణింపఁబడినందున దీనికి విప్రనారాయణచరిత్ర మనియు నామాంతరము గలదు. ఈవిప్రనారాయణునికే భక్తపాదరేణు వని యర్థమిచ్చు తొండరడిప్పొడియాళ్వా రని యఱవపేరు. ఈపుస్తకమునందలి కవిత్వము మనోహరముగానే యున్నను, నందందుఁ గవిత్రయమువారి ప్రయోగములకు విరుద్ధము లయినప్రయోగములు గానఁబడు చున్నవి.

ఇందలికథయు మిక్కిలి యింపుగా నుండును. విప్రనారాయణుఁ డనువైష్ణవబ్రహ్మచారి కావేరీతీరమున శ్రీరంగక్షేత్రమునందు నొక పూలతోఁట నాటించి యందు వసించుచు మాధుకరవృత్తిచే జీవించుచు భక్తితో శ్రీరంగనాయకునకుఁ దులసిమాలల నర్పించుచుఁ గాలము గడపుచుండెను. ఇట్లుండఁగా మధురవాణియు దేవదేవియు ననువేశ్యలక్కచెలియం డ్రిద్ద ఱాతని నాపుష్పవాటిలోఁ జూచి యాతనినిష్ఠ కద్భుతపడి భక్తితో మ్రొక్కఁగా నతఁడు వారిమ్రొక్కు గైకొనక పోయెను. అప్పుడు దేవదేవి యలిగి యప్పతో నెంతయు నెదిరించి పలుకఁగా మధురవాణి చెల్లెలినూరార్చుచు నెట్టకేలకు శాంతచిత్తను జేసి యతనివైరాగ్యమును గొంత ప్రశంసించెను. అప్పమాట లంగీకరింపక బహువిధంబులఁ జెల్లె లావీరవైష్ణవుని విటుని జేయవచ్చు నని యు, అప్ప యతని నట్లు చేయుట సాధ్యము కాదనియు వివాదపడిరి. దేవదేవి తా నావైష్ణవబ్రహ్మచారిని విటునిజేసి యింటికిఁ దేలేకపోయిన పక్షమునఁ దాను వేశ్యావృత్తిని విడిచి దాసి నయ్యెద ననియు మధుర

వాణి యతని నట్లు చేయఁగలిగిన యెడలఁ దాను దేవదాసీత్వము విడిచి యుండే దాసిని నయ్యెద ననియు నొండొరులతోఁ బంతములు పలికిన మీఁదట దేవదేవి తనరత్నాభరణములను గస్తూరితిలకమును దీసి తులసిపూసల పేరులను ఉరుమణినామమును వేసి దాసివేషముం బూని, దాసరిసానినై తిన్నఁగా విప్రనారాయణుఁడున్న యారామమునకుఁ బోయి యాతనికి నమస్కారముచేసి, హేయభాజనమయిన వేశ్యావృత్తిపై విరక్తి పొడమినట్లు నటించి, వేశ్యావృత్తిని నిందించుచు దియ్యనిమాటలు చెప్పి యాతనిచెంతఁ జేరి పరిచర్యచేయుచు దాస్యవిషమున మెల్లమెల్లఁగా నాతనియుల్లము గలంపఁ జొచ్చెను. ఇట్లు కొంతకాలము దాసురాలిప్రాపు గలుగుచున్నటికి విప్రనారాయణుని సజ్జనకఠినమైనహృదయము దినదినక్రమమునఁ గరఁగి నీటికంటెను బలుచనై దేవదేవి మనస్సుతో నైక్యమయ్యెను. అంతట గురువే దాసురాలికి దాసుఁడయి పరిచర్యచేయ నారంభించి, వేడుకొనఁగా మొట్టమొదట నాటక్కరి వారాఁగన నీతులఁజెప్పి యాతనిచేత బ్రతిమాలించుకొని భాగవతకైంకర్యము సంగ్రహించి తుద కాతని నింటిబంటును జేసి తనయింటికే కొనిపోయి పందెము గెలిచెను.

ఇట్లా వైష్ణవపటుని విటునిజేసి తెచ్చి యిల్లు చేర్చినతరువాత వేశ్యమాత తగులుకొని కూఁతునకు బుద్ధిచెప్ప మొదలుపెట్టెను. తాను బట్టినప్రతిజ్ఞ నెరవేరినందున కూఁతురును దల్లిమాటలకు సంతోషించి కొత్తయల్లుని నిల్లువెడలింప దల్లిం బురికొల్పిన నాసన్నంగైకొని వేశ్యమాత నూతనజామాతను జేరి కసరి సాగనంపగ నాభాగవతోత్తముడు వేశ్యాగృహము విడిచి తనకుటీరముచేరి తనహృదయేశ్వరిని తలచి చింతిల్లుచుఁ బ్రియురాలి గుణసంపత్తిని బ్రశంసించి యడియాసపడుచు భూలోకమున వేశ్యలకుఁ దల్లులను సృష్టించినందునకు బ్రహ్మదేవుని నిందించుచుఁ బరితపింపఁ జొచ్చెను.

వేశ్యాసంపర్క మెట్టిదృఢమనస్కుల నయినను ననర్థములపాలు చేయకమాన దనుముఖ్యాంశమును జక్కఁగా బోధించు నీగ్రంథమును శ్రీచింతామణీముద్రాక్షరశాలను గాసిసదాదిగ ముద్రింపఁ

లము. బహువ్యయప్రయాసలకు లోనయి యుత్తమోత్తమప్రబంధములఁ బ్రకటించి, యాంధ్రప్రపంచమున కుపకారము గావించిన వర్తమానాంధ్రకవితాపితామహు లైన బ్రహ్మశ్రీ రావుబహదూరు కందుకూరి వీరేశలింగము వారు మా యభ్యుదయమునెడ దయార్ద్రహృదయు లయి, [illegible] దవలసిన యీనాములను నందుసహితము ప్రయోజనముకోయుఁ దలంపక ప్రకటనహక్కుద్రిపత్రికల నతిజాగరూకతాపరిశోధితముల నన్నిటిఁ బరిశీలించుచు మాకెంతయుఁ బ్రోత్సాహకరంబుగ నుండునట్లు దయచేసినందులకు వారియెడ మిగుల కృతజ్ఞుల మగుచున్నారము.

భాషాభివృద్ధికరములు నీతిబోధకములు నగు నిట్టిపూర్వకవిప్రణీతము లగునముద్రితగ్రంథము లెవ్వరియొద్దనైన నున్నయెడల వ్రాసి పంపినఁ గృతజ్ఞతాపూర్వకముగఁ గైకొని వానిఁ బ్రకటించెద మని సంతోషపూర్వకముగఁ దెలియఁజేయుచున్నారము.

రాజమహేంద్రవరము,
24—5—06.

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సు.

# రెండవకూర్పు పీఠిక.

ఆంధ్రభాషాభిమానులారా!

ఈయుత్తమగ్రంథముయొక్క మొదటికూర్పు ప్రతులన్నియు స్వల్పకాలములోనే విక్రయింపఁబడినందున ననేకులు ప్రతులకు వ్రాయుచుండుటచే దీనినిప్పుడు మరల ముద్రింపించితిమి. ఇది యందఱుఁ జదివి యానందింపఁదగిన గ్రంథమని వేఱుగఁ జెప్పనక్కరయే లేదు. ఇంక నిట్టి యత్యంతమనోహరగ్రంథములు ముద్రించు ప్రోత్సాహము నాంధ్రదేశీయులు గలిగించెదరని హృదయపూర్వకంబుగా నమ్ముచున్నారము.

రాజమహేంద్రవరము.
12—7—1924.

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సు.

# వైజయంతీవిలాసము

అను

# విప్రనారాయణచరిత్రము

—— :)o(: ——

## ప్రథమాశ్వాసము.

### అవతారిక.

ఉ. శ్రీవసుధాసుతాంఘ్రి వివరింప శిరీషదళోపమాన మీ
త్మౌన్నరుకేల్మి సగ్గుణకర్కశ మశ్మము మెట్టఁ బల్కె నె
ట్లీవసుధామరుం డనుచు నింతులు పల్కఁగ నంటఁ గొంచులో
కావనుఁ డైన పెండ్లికొడు కస్మదభీప్సితముల్ ఘటించుతన్.

చ. జనులరు దండనాథునకు చాపలతన్ దరియంగఁ జూచి లో
నినుపఁగఁ గూర్మినీడలను నెమ్మి రహి న్బ్బరి విప్ప నయ్యెడన్
గనుఁగొనువారికి న్గలిగెఁ గన్నులవందు వటంచు నెచ్చెలుల్
ననుపులుపల్కఁ గన్గొనల నవ్వు ధరాసుత మమ్ముఁ బ్రోవుతన్

చ. మిహిరతనూనపాద్యుతుల మించి సమంచదుదారశక్తిచే
బహిరబహిస్తమస్తతులఁ బాపుచు శేషశయానుకార్యని
ర్వహణసమర్థమై యతిపరంపరఁ బెంపెసలార్చు నమ్మహా
మహాముసుదర్శనం బెపుడు మత్కృతిఁ గూర్చుఁ బ్రసన్నభావమున్

క. అమరఁగ నేఘను శేష
త్వము తగ శేషిత్వ మర్థవంతం బగుఁ ద
త్కమలాక్షున కట్టిసహ
స్రముఖుండు వచఃపరంపరల్ గ్రప సేయున్.

శా. దాసుం డై సఖుఁ డై తురంగ మయి చిత్రచ్ఛత్ర మై మేల
ౌ సింహాసన మై సుమవ్యజన మై యంకోత్తమం బై రమే

ప్రథమాశ్వాసము.

శా. ఆసారంగధరుండు గంగ మనుభార్యారత్నము న్బెండ్లియై
వాసి న్వన్నెయు రా మెలంగి కనియె న్వంశావను న్బావను
న్మ్యాసప్రామాద్గణకావతంసనిరతాభ్యుద్ధితనానాకళా
ధీసంధానసురేంద్రమంత్రి గిరిమంత్రి న్మంత్రిమాదారమున్. 19

క. గిరిమంత్రిమాళిచంద్రమ
తరుణీమణియందుఁ గనియె దానకళాభా
స్కరతనయుని ధరఁ దమ్మన
ధరధైర్యు సమానశౌర్యుఁ దతగాంభీర్యున్. 20

మ. అనఘుం డాగిరిదండనాయకునితమ్మామాత్యసద్దానసం
జనితోదారయశోవిలాసములు నిచ్చల్ గేరు మందాకినీ
ఘనసారామృతహారహీరసురరాడ్గంధర్వగంధేభచం
దనమందారసుధాంశుబింబములయందంబుల్ వినిందించుచున్. 21

ఉ. తమ్మనయంబుఁ బ్రోచుటకు ధారుణి బంధులు బంధుపారిజా
తమ్మన రామభక్తి గని తాత్త్వికులెల్లను వీని దారచి
త్తమ్మనఁ జూపులం దనిసి ధార్మికు లీతని దెంతమంచివృ
త్తమ్మన నాగిరిప్రభునితమ్మన మించె నుదంచితస్థితిన్. 22

ఆ. తమ్మమంత్రి గాంచెఁ దిమ్మాయియందు నం
దనుల శౌర్యసింహు నారసింహుఁ
జతురబుద్ధిచంద్రు సత్కళాగణచంద్రు
గిరిచమూపరేంద్రుఁ గీర్తిసాంద్రు 23

వ. అక్కుమారరత్నంబులయందు. 24

క. సారంగు తమ్మమంత్రికి
మారుఁడు నరసింహమంత్రి మహి రహిఁ కెక్కెన్
ధారాళదానశమదమ
పౌరుషగాంభీర్యధైర్యపటుశౌర్యములన్ 25

సీ. ఏమంత్రిదాతృత్వ మినతనూభవకల్ప
భూజాతమేఘుల కోజబంతి
యేమంత్రిమతిలీల యిభవక్త్రషణ్ముఖ
స్వర్వరధీశగురుమనీషలకు సాటి
యేమంత్రిసత్కీర్తి హిమశైలకైలాస
పర్వతేందులకు సౌభాగ్యధాత్రి
యేమంత్రివిక్రమం బింద్రనందనభీమ
చర్యలకును నతిస్మారకంబు
పరఁగ నేమంత్రి తేజంబు పవనమిత్ర
భానుభవఫాలలోచనప్రభల కుద్ది
యాతఁడు బుధబంధులోకసన్నుతికిఁ దగఁడె
మంత్రికులహేళి నరసింహమంత్రిమౌళి 26

క. సారమతి యాన్నృశింహుఁడు
వారాశిగభీరుఁ డతులవైభవమున గౌ
రీరమణి నీశుఁడుం బలె
నారూఢాన్వయ వరించె నక్కమసాధ్విన్ 27

సీ. అశ్రాంతశాంతిదాంత్యతులవర్తనముల
నలయరుంధతిసాటి యక్కమాంబ
కల్యాణరూపసౌశీల్యలక్షణముల
నవనిపుత్రికపోల్కి యక్కమాంబ
ప్రణుతపాతివ్రత్యగుణవైభవంబుల
ననసూయ పెన్నుద్ది యక్కమాంబ
యతిథిసంతర్పణవ్రతవిధానంబుల
నన్నపూర్ణకు జోక యక్కమాంబ
యనఁగ లక్ష్మీకటాక్షవీక్షానులబ్ధ
సకలసంపత్సమృద్ధిచే జగతియందుఁ

బొగడఁ దగు నస్మదాదికపుత్రజనని
హరికృపాలంబ నరసమ్మయక్కమాంబ. 28

చ. అనఘుఁడు తన్నృసింహవిభుఁడాసతి యక్కమయందుఁ గాంచెముం
దనుపమవర్తనుం డగుననంతన మంత్రిశిఖామణిన్ సమున్
ఘనుఁ డగువేంకటాద్రి గణకప్రభుసన్నుతు నాసహోదరుల్
చనువున వామదక్షిణభుజంబులుఁ బోలె సహాయులై తగన్. 29

చ. ఇనసమతేజులౌ నృపుల నెల్ల మహమ్మదుశాహి యేలు నీ
యెనుబదినాల్గుదుర్గముల నేలినయేలిక గోలకొండఁ ద
ద్ఘననగరీస్థలిన్ గరణికం బొనరించెనుఁ దమ్మమంత్రి యా
జనపతి రమ్ము పొమ్మనఁ బ్రజల్ జయవెట్ట గృహస్థు లౌనటన్. 30

వ. అట్టివంశంబున మహోన్నతుండనై వివిధభోగంబు లనుభవించుచు
నుండ నొక్కనాఁడు. 31

సీ. రవికోటిరుచిపెంపు రవణింపుమణి
కిరీటంబువాఁడు సులలాటంబువాఁడు
ప్రతి లేక తనుజోక భాసిల్లుసిరి
పేరిజోటివాఁడు సువర్ణసాటివాఁడు
కరుణారసము మించుకమలాలి వర్షించు
చూపువాఁ డెన లేనిరూపువాఁడు
పలువన్నియలమించు దులకించుడా
మూపువింటివాఁ డభ్రంబువంటివాఁడు
నగుమొగంబున నెలవంక నలికమైన
తిరుమణి ధరించువాఁ డొక్కదివ్యపురుషుఁ
డెదుట నిలుచుండి నాపేర నీవు సేయు
కావ్య మంకిత మొనరింపు భవ్యసరణి. 33

క. అని పల్కినంతలో మే
ల్కని నలుదిక్కులును గలయఁ గన్గొని స్వప్నం

బునఁ గులదైవము రఘుపతి
నను ధన్యునిఁ జేయ వచ్చినాఁ డని తెలివిన్. 33

వ. ఆహా మత్పూర్వకృతసుకృతపరిపాకం బతిమధురమధురసాస్వాదనం బున వెగటువడునతండు కట్వామ్లాదికంబు రుచి గొనుచాదంబునఁ బురాతనప్రాచేతసముఖ్య మహాకవివచస్సుధారసంబులు గ్రోలు వీనుల శ్రీరామచంద్రుండు మదీయాల్పసారవాక్యంబు లానుటకు నుత్సహించెఁ గృతార్థుండ నైతి మత్సంకల్పంబు సఫలంబయ్యెనని కృతినిశ్చయుండ నై యమ్మహానుభావునకు. 34

## షష్ఠ్యంతములు.

క సుభగనిజపాదుకాఖ్య
ప్రభులంబనభూరిరాజ్యపదభరతునకున్
సభయశరణాగతామర
శుభరతునకు నతులసద్యశోభరితునకున్. 35

క. భీ రదిక్తటకరటిఘ
టాకట నిర్భేదచాపటంకారునకున్
భూకాంతాపీరధ్రా
డ్డ్యాకిణకర్కశభుజావిటంకారునకున్. 36

క. ఖలతాటకావిపాటన
బలదర్పితసన్మహర్షి భావితరతుఁ
కులహింసాపేతునకును
జలనిధివైకుంఠతులితసాకేతునకున్ 37

క. రక్షోగణవిక్షోభణ
దక్షోద్భట బాణధాళధళ్యాహతదృ
గ్వీక్షుడివాంధవిపక్షుర
కక్షీణవచోనుదత్సహస్రాక్షునకున్. 38

క. శ్రీమహిళామూర్త్యంతర
భూమిను తాయోగయోగ్యభువనాద్భుతశే
ఖామంగళాంగజితసు
త్రామమణిస్తోమునకును రఘురామునకున్. 39

వ సమర్పణంబు గా సభ్యుదయపరంపరాభివృద్ధి గా సభిమతార్థసిద్ధి గా నారచియింపంబూనిన వైజయంతీవిలాసంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 40

### శ్రీరంగపురవర్ణనము.

సీ నిలిచె నేరాజధానిం బయోరుహాసను
సజ్జపూల ననంతశయనమూర్తి
చెందె నేకటకంబునందు సంతతసర్వ
పరిపూర్తితోడం ద్రిపాద్విభూతి
పుట్టె నేపట్టణంబునం దృణద్రుమలతా
మూర్తులై తన్నిత్యముక్తవరులు
ప్రవహించె నేవీటం బరిఖావిభూతి
నవ్విరజాస్రవంతి కావేరిపేర
వేదశృంగంబు నోంకారవిగ్రహంబు
నైన శ్రీరంగదివ్యవిమానరాజ
మెచట నివసించె నిల దాని నెన్నందరమె
పుణ్యనికరంబు శ్రీరంగపురవరంబు. 41

సీ. ఆసించు నెవుడు నత్యాసక్తి నమ్మహా
నటుడు నేనగరిం గోణంగి యగుట
వాంఛించు వాగ్వధూవరుం డతిప్రేమ
నేపట్టణంబున మూగ బారుదనము
కాంక్షించు నింద్రుం డుత్కంఠతో
నేరాజధానిలోపల నుపాదానపరత

కామించు దేవర్షిగణము లేపెనుఁ బోల
శ్వపచపక్షిమృగాదిజంతువృత్తి
విరజ కావేరియై పుట్టి పరిఖ గాఁగఁ
బరమపదవల్లభుఁడు రంగభర్త పేర
నాయకుఁడు గాఁగ వైకుంఠనగరి తాన
యైన శ్రీరంగపురము శక్యంబె పొగడ. 42

చ. రమణ జెలంగుచున్న నగిరంగవిమానశిఖాంతరత్నకం
భములు నిజద్యుతిం బొదువఁ బ్రత్యహమున్ జను పేళిచూచి డెం
దమున సదా భజించు ననుదార్చ్భరమాపతియే తదేకర
త్నముగ ననంతరత్నత వృథా యనుచుం దదుపాస్తతేజుఁడై. 43

ఉ. ఏతటిఁ జంద్రపుష్కరిణి నీఁతలు వెట్టుచు వేల్పుఁజాలు భ
స్మాత్మజనాఘముల్ చనెడుచందముఁ దజ్జలజాతభృంగసం
ఘాతము లుప్పరం బెగయుకైవడియున్ వివరింప నొక్కటీ
రై తెలియుంగ రామి నొకయప్పటికిన్ బరికించు ఝంకృతిన్. 44

తే. సారెసారెకుఁ బౌరకర్పూరగంధు
లాడుకావేరినీటఁ బెం పైనపైరు
పంటధాన్యంబు లచ్చటఁ బండు గానఁ
బుడమిలో వడ్లు కర్పూరభోగులయ్యె. 45

వ. అందు. 46

సీ. అలికాదికాంగంబు లనుగతశ్రీచూర్ణ
ధవళోర్ధ్వపుండ్రబాంధవము నెరప
వదనాంబుజములు దివ్యప్రబంధాను
సంధానవాసనతోడ నంటు సేయఁ
గంఠదేశంబులు కమలాక్షతులసికా
మాలికాసౌహార్దలీల నడప

బాహుమూలములు శుంభత్సుదర్శన
పాంచజన్యలాంఛనమైత్రి సంఘటింప
నాజవంజవఖేదమహాబ్ధిమజ్జ
దఖిలచేతనసంరక్షణావతీర్ణ
విష్ణుపర్యాయమూర్తులై వీట నుండ్రు
భాగవతు లాత్మవిద్యానురాగపతులు. 47

సీ. రమణీయతేజోవిరాజులు రాజులు
పటుపరాక్రమసముద్భటులు భటులు
నిజబలాధరితదిగ్గజములు గజములు
హరిణవేగజితార్కహరులు హయులు
వివిధక్రతుప్రీతవిబుధులు విబుధులు
కవితాభిమతసుకృత్కవులు కవులు
రతిరాజకంఠహారమణులు రమణులు
సద్ధర్మవర్తనుల్ వర్తకులును
గలిగి కైవల్యఫలదాయకక్షితీంద్ర
భూమిరుహవల్లి యైనయప్పురమతల్లి
విలయమున నశ్వరముగాక వెలయ సరసి
శాశ్వతంబుగ నేలు నధీశ్వరుండు. 48

సీ. విలయసన్న్యగ్రోధదళశాయి శాంబరీ
బాలకుండు త్రిలోకపాలకుండు
కమలాకపోలకుంకుమపత్రరచనా
విచక్షణుండు గజేంద్రరక్షణుండు
వివిధషోడశసహస్రవిలాసినీ మనో
రంజనుండు నిశాటభంజనుండు
సనకాది సంయమీశ్వరలోచన చకోర
చందిస్తుండు సుధాబ్ధి మందిరుండు

చరణనీరాజసక్రియా చరణకలిత
నమదుమాసఖ శతముఖ ప్రముఖ దివిజ
రాజకోటీర కోటీవిరాజితాబ్జ
రత్ననీరాజితవిభుండు రంగవిభుఁడు. 49

తే. ఆమహాదేవు కరుణాకటాక్షవీక్ష
ణప్రభావంబువలన నిజప్రజలకు
దురితరోగాపమృత్యువుల్ దొలఁగి చెలఁగు
పుణ్యరమతల్లి శ్రీరంగపురమతల్లి. 50

మ. విమదధ్వాన్యమత ప్రభూతమహిమన్ విఖ్యాతియై తత్పురో
భయపార్శ్వంబుల నప్రయత్నపరిఖా భావంబునంబొల్చు న
క్షయపుణ్యాకరవారి వారినిధికిన్ గారాపుదేవేరి వా
గ్జయితాద్రీంద్ర కుమారికుంభ భవసాటోన్నారి కావేరినాన్. 51

నారాయణుండను వైష్ణవునిచరిత్ర

క. ఆసరిదగణికడఁ బెం
పై సప్తశతోర్ధ్వ శిఖధరామరనివహా
వాసంబు మండగుడి యన
భూసురపుర మొకటి వెలయు భూసురపురమై. 52

గీ. ఇందిరాసఖుఁ డను పేర నందు నుండు
నాదినారాయణుండు లోకైకభర్త
ఘోరకలికాల కలుషాంధకారతతులు
పారయుకుండ. కృపాదృష్టి పరఁగఁజేసి. 53

శా. పారంపర్యసమాగ తాద్వయమను బ్రహ్మజ్ఞ లామ్నాయచూ
డారూఢస్ఫుట శేముషీకు లరిమడ్వర్గోద్ధితాతంకధి
క్కారసా్వంతులు నిత్యభాగవత కైంకర్యానురక్తుల్ నవ
శ్రీరామానుజమార్గు లప్పురమునన్ శ్రీవైష్ణవాగ్రేసరుల్. 54

వ. అందు. 55

సీ. వేదవేదాంగాది విద్యాప్రవీణుఁడు
పరతత్త్వవిజ్ఞాన పారగుఁడు
నిత్యభాగవతార్చ నాత్యుత్సుకస్వాంతుఁ
డఖిలజీవదయాపరైకబుద్ధి
యతులితైకాదశీవ్రత నిత్యశీలుఁడు
ద్వాదశీపారణోత్సవ విధాయి
యగణితశమదమాది గుణసంపన్నుఁడు
త్రిభువనస్తుత్య నిర్నిద్రయశుఁడు
వంశపారంపరీలబ్ధ వైష్ణవాంక
పంచసంస్కార విభవ విభ్రాజమానుఁ
డాత్మసన్నిహితాదినారాయణాంఘ్రి
యుండు నారాయణాహ్వయుం డొకగృహపతి 56

శా. ఆనారాయణు ధర్మపత్ని పతిసేవాలోల సంశీల తా
నూనప్రోద్యద గణ్యపుణ్య యసమానోదార శృంగార లీ
లానిస్సారిత విశ్వలోక మహిళాలావణ్య విప్రాన్వయ
శ్రీసీతాకరణిక్ష్మ యెన్నఁ దగు లక్ష్మీనామధేయంబునన్. 57

క. శ్రీగన్యూత సాలక్ష్మి
నారాయణు లుండుఁ, మనుజనారీపురుషా
కారము దాల్చినలక్ష్మి
నారాయణు లని జగజ్జనంబులు వొగడన్. 58

వ. ఇట్లా దంపతులు కులశీల జనస్తుత్య నిత్యానుకూల దాంపత్యంబు
లం బ్రవర్తించుచుండ నొక్కనాఁడు. 59

సీ. మహనీయనలినాక్ష మాలికావలయంబు
కురుబోడితలఁ జుట్టుకొన నమర్చి
శ్రవణాక్షిఖురశృంగ సహితమై కప్పారు
సారంగచర్మము నంసమునఁ బూని

పృథులసాలగ్రామ పేటీసహిత మైనక
కపాల కక్షభాగమునఁ దాల్చి
కాషాయ కౌపీన కలితమస్కర దండ
కుండికల్ చేదోయిఁ గుదురుకొల్పి
యడుగడుగునకు నారాయణా యటంచు
నరుగుదెంచెఁ దదీయ గేహంబునకును
మాధుకరవృత్తి తనుయాత్ర మహిఁజరించు
యతివరుం డొక్కరుండు మధ్యాహ్నవేళ. 60

గీ. వచ్చిన యతీంద్రునకును దద్వైష్ణవసతి
భిక్ష తెచ్చిన నతఁ డామృగాక్షిఁ జూచి
యొందు ననపత్యభిక్ష నే నంద ననుచు
నొల్లక చనంగ నతని కయ్యువిద యనియె. 61

వ. మహాత్మా వైష్ణవగృహంబున దేవపూజానంతరంబున నతిథిభాగంబు విభజించి నాయుంచిన శ్రీవిష్ణుప్రసాదంబుఁ బ్రాకృతాన్నంబునుం బోలె నుల్లంఘింపం దగునే మీ రెఱుంగనిధర్మంబునుం గలదె యేతదర్థంబు చిత్తంబునకుఁ దెచ్చుకొండనిన నతం డది యట్లు కా నిశ్చయించి నెమ్మది సమ్మతిలి యమ్మాధుకరంబుఁ గైకొని చనియెనంత నక్కాంతారత్నంబును యతివాక్యంబు మనంబునకు ఘనం బైనఖేదంబు నాపాదింపఁ జింతాక్రాంతయై యున్న సమయంబునఁ దదీయభర్త చనుదెంచి తత్పత్నీ వైకల్యంబు గాంచి యిది యేమికారణం బనిన నయ్యతివ యయ్యతివాక్యం బెఱింగించి పతి కిట్లనియె. 62

శా. దోడ్డాని యీాకుల మంచు నెంచఁ దగుసాధుస్తుత్య వంశంబునన్
బొడ్రత్నంబునఁ దేజరిల్లు జననంబుం బొందినన్ వేల్పురా
గిడ్రా పోమ్యజనాలి కీమె యనుసత్కీర్తిం బ్రదీపించినం
గొడ్రాలై నవధూటిజన్మ మని పేర్కోఁ నిష్ఫలం బిమ్మహిన్. 63

గీ. దానధర్మము లెన్ని చందములనైనఁ
దగ నొనర్చినఁ గల్గునే సుగతి జగతి
సారలౌకిక వైదికాచారనియమ
కలన గలపుత్ర తిలకంబువలనఁ గాక. 64

గీ. దేహి యని చేయి చాఁచినదేహి కిడను
మనకు భోగింపఁ దగినజీవన మొసఁగి
నందనానంద మీఁ డాయె నిందిరాధి
పతికి నపచార మేమి చేసితిమొ కాని 65

వ. అనిన సతికిఁ బతి యిట్లనియె. 66

క. కారణము లేక చెందవు
ధారుణి నాపదలు సంపదలు నిందులకై
యారట పడి సర్వేశ్వరు
దూఱుట గోరుటయుఁ దగదు తోయజనయనా. 67

వ. అని నిజకాంత నూఱడించె నారాత్రి వేకువ నయ్యిందువదన
స్వప్నంబున. 68

ఉ. నల్లనిమేను నిల్వుతిరునామము పచ్చనివట్టు నాభిపైఁ
దెల్లనితమ్మియుం గలుగుదేవుఁడు కుంకుమవన్నెపుల్గురా
బొల్లని నెక్కి నల్వుఁదెలుపుం గలపువ్వులదండ దెచ్చి యు
త్ఫుల్లనిజాంజలిం జిగురుఁబోఁడి కొసంగెను సత్కృపామతిన్. 69

మ. కరుణావారిధి శౌరి దివ్యసుమనోగంధోల్లసన్మాల్య మా
దరణం బొప్ప నొసంగ నప్పుడె యహో తద్దివ్యజయంత్యాంశవి
స్ఫురణన్ గర్భముదాల్చి పొల్చెఁగడు నప్పూఁబోఁడి భాస్వద్ద్యుతిన్
హరిణాంకప్రతిపత్కళావహనశోభాంచత్ప్రతీచీరుచిన్. 70

వ. ఇట్లు గర్భంబు దాల్చి నవమాసంబులు పరిపూర్ణంబైనయనంత
రంబ. 71

## విప్రనారాయణుని జననము.

క. మాసంబులలోపల నే
మాసము దా ననియె మున్ను మధుసూదనుఁ డ
వ్వాసమున నింద్రదారక
మాసమున యప్పుణ్యవతి కుమారుం గనియెన్. 72

వ. ఇట్లు జన్మించినయక్కుమారరత్నంబునకు గ్రమంబున జాతకర్మ
నామకరణాదిసంస్కారంబు లొనగూర్చి విప్రనారాయణాభిధానం
జేసి యథాకాలంబున నుపనీతుం గావించినయనంతరంబున. 73

గీ. వేదవేదాంగశాస్త్రాదివిద్య లెల్ల
గురుముఖంబునఁ జదివి తత్పరత నతఁడు
విష్ణుభక్తులఁగన్న సేవించుఁ బుడమి
నెరఁగి మీపాదసేవన నే నటంచు. 74

గీ. భక్తులకుఁ దొండ రంఘ్రిశబ్దమున కడియు
రేణువునకుఁ బొడి యని యారీతి ద్రవిడ
భాషఁ బరఁగుటఁ జేసి తద్భాషజనము
లతనిఁ దొండరడిప్పొడియండ్రు భువిని. 75

సీ. సాత్త్వికత్వము పురుషత వహించినరీతి
వినయంబు మూర్తిభవించినట్లు
కరుణ మనుష్యవిగ్రహము దాల్చినపోల్కి
జ్ఞానంబు సాకార మైనపగిది
సత్యంబు పురుషవేషము ధరించినలీల
తాల్మి శరీరవంత మగుభాతి
శాంతంబు మానవజన్మ మెత్తినజాడ
హరిభక్తి తను వొందినట్టిసరణి
సకలకళ్యాణగుణరత్నజలధి యగుచు
వెలయు శ్రీవైష్ణవాచారసీమఁ బుద్ధి

భగవదష్టాక్షరీమంత్రపరమజపప
రాయణుం డైన విప్రనారాయణుండు. 76

క. వనమాలికాంశమున సం
జనితుం డగు వాసనావశమున నతనికిన్
వనమాలిక లంబుజగో
చనునకు నర్పించుబుద్ధి జనియించుటయున్. 77

సీ. భూతనిర్మాణైకచాతురి గల్గఁ గల్గాతి
నెయ్యది విష్ణుఁ డజున కొసఁగె
నజుఁడు నెద్దాని నిజాత్మసంభవుఁడైన
మనువు ప్రార్థింప సమ్మతి నొసంగె
మనువు నిక్ష్వాకువేఁడిన నేదియొసఁగెను
నర్చించెనాతఁ డెయ్యది యయోధ్య
నిక్ష్వాకుపిమ్మట నెద్ది దాఁబూజించి
జానకీపతి విభీషణున కిచ్చె
నతఁడు గొనిపోవఁ జంద్రచోళాధిపతికి
నిచ్చినవరమ్ము దలఁచి వాఁ డేలుచోళ
దేశమందున నిల్పె నేదివ్యధామ
మట్టిశ్రీరంగధామంబునందు మిగుల. 78

గీ. ఆదిభోగీంద్రభోగశయ్యాతలమున
నుభయదేవీసమేతుఁడై యున్న దేవ
దేవుఁ గరుణాపయోధి రాజీవనాభుఁ
బేర్మిఁ బూజించు నవపుష్పదామకముల. 79

వ. ఇట్లు పూజించుచుండి. 80

గీ. పరులతోఁటలవిరులచే నరుల నెంత
పెంపుగా స్వామికే సమర్పించుచున్న

దీనిచేఁగూలి మాత్రించెకాని పూర్ణ
ఫలము రాదని యొక్కయుపాయ మెంచి. 81

క. ఆమహి శ్రీరంగేశ
స్వామికిఁ బడమట. గవేరజాతీరమునన్
భూమకుటంబై తన రెడు
శ్రీమకుటద్వీపమధ్యసీమ మునందున్ 82

క. దేవార్చనానిమిత్తము
దా వేలుకతోఁట సేయఁదలఁచి యతండా
త్మాప్తగృహస్థులచేతన్
వేవిలి సుక్షేత్రభూమి విలువకుఁ గొనియెన్. 83

వ. ఇట్లు గైకొని. 84

సీ. అది మఱియు మెత్తగాదున్ని యచ్చుగట్టి
విత్తనాల్చల్లి యలరఁ దీవియలయంట్లు
నాటి కారీపరజము సాంద్రముగఁ జల్లి
వినువ కేతాన నెత్తుఁ గావేరినీరు. 85

క. జాజులు చేమంతులు విర
వాదులు కురువేరు కుందవాసంతికలున్
గేదంగులు కరవీరము
లాదిగఁ బోదిదిగను జేసె నారామమునన్. 86

గీ. చుట్టుపంచాది పెట్టించికట్టె నందుఁ
జవుకముగ మూఁడుచేతుల చవికెయొకటి
నేమమునఁబెంచె దత్పురోభూమిఁ బరమ
పావనంబైనయొక తులసీవనంబు. 87

వ. ఇవ్విధంబునఁ బుష్పవాటి నాటించుచు నతండు. 88

శా. స్వాధ్యాయంబు బఠించు సాంగకముగా సంధ్యాద్యనుష్ఠానముల్
విధ్యుక్తక్రియ నాచరించుఁ దఱితో వ్రేల్చున్ప్రభూతాత్ముఁడై

మధ్యేరంగశయానమూర్తి కిడు సమ్యగ్భక్తిఁ దోమాలికల్
మధ్యాహ్నంబునఁ గుచ్చి బిత్తుఁ దనుపు న్నాథూకరప్రక్రియన్. 89

క. ఈరీతిని భైక్ష్యము తను
ధారకముగ నతఁ డనారతము నేకత మ
య్యారామముఁ బోషించును
భూరిసముత్సుకత శిశువుఁ బోషించుగతిన్. 90

క. శ్రీధరసేవారతుఁ డగు
నాధరణీసురునితోఁట నలరించుట కై
సాధుగతి వచ్చెనో యన
మాధవుఁ డేతెంచె వనరమాధవుఁ డంతన్. 91

వసంతర్తు వర్ణనము.

సీ. మదనప్రతాపాగ్నిమంటలు వ్రాలె
లేమావులఁ జిగురుజొంపములు వాలిచే
నసమాయుధునికీర్తి యెసఁగుకై వడి
మల్లికాకుంజములను మొగ్గలు దనర్చె
స్మరగజకర్ణచామరమ్ములై పున్నాగములఁ
బ్రసూనగుళుచ్ఛములు ఘటిల్లె
జలజాస్త్రబలరేణువులు నాఁగ సంపెంగ
గమి మరుద్గత పరాగములు నెరసెఁ
గుసుమబాణాసన ముహురాఘుష్యమాణ
కాహళీశంఖపటహఢక్కల తెఱంగు
దాల్చె నామని యన మహాధ్వని నొనర్చెఁ
గీరకలకంఠ సమదభృంగీకులంబు. 92

సీ. అంగజాయత్తాంతరంగ జాయాకాంత
ఘోరవాయువ్యకింశారుతములు
జరమతంగజపరిస్ఫుర దుపహ్వరగిరి

సై్వరసంచార నిర్భరుతములు
స్మరసమీరకస్వన్న సరసవాహోత్పన్న
భూరిగర్వాంభ శ్శరారుతములు
ఃధిః మర్దన మహారథికమన్మథసహా
యోరువీర విహార చారుతములు
హాఃగతి సంచరించెఁ గావేరికాప్ర
తీరసారస కమల కల్హారకుముద
సార సౌరభ్య సంభార భారవహన
మారపరిచార మధుమాస మారుతములు 93

వ. అప్పుడు వన్యాభిరామంబులు, వర్ధితయామంబులు, వాచాలశుక
పిక స్తోమంబులు, వలమానభృంగంబులు, వాహ్యాళివిహారదనం
గంబులు, వర్ధిష్ణుమలయపవమానంబులు, వర్ధితజాతి ప్రసూనం
బులు, వాసితశీతలాంభంబులు, వల్గత్పరాగ ఘనసరంబులు నైన
యవ్వాసరంబులయందు 94

క. దివములు రేలు ను సధికో
త్సవమున నవైష్ణవావతంసము వికస
న్నవమాలికాది సుమముల
నవమాలిక లిందిరాధి నాథున కొసఁగున్. 95

గీ. పాటలాదిసుగంధ పుష్పప్రకరము
లావని సృజించె శ్రీరంగధామమునను
హేమపుష్పంబు లలరింతు నే నటంచు
వచ్చెనో యన వేసవి వచ్చె నంత. 96

గ్రీష్మర్తు వర్ణనము.

సీ. చండభానుఁడు కర్కసము చేసి మున్ను దా
మహి కిచ్చునప్పులు మరలఁ గొనియె
వారిపూర్ణము లైన వసుధారకలశముల్

శివలింగమూర్తుల శిరము లెక్క

స్పృష్టమందిరములఁ బానీయకుంభంబులు
వెస నుట్టిఁ గట్టుక వేలఁ దోడఁగ
భువి నెల్లజనులదప్పులు మాన్పు శక్రంబుఁ
దాఁ దప్పి గొని నీళ్ళు దారవఁ జొచ్చె
హరుఁడు కైలాసకుధరసౌధాగ్రవసతి
విడిచి వటమూలతలమున విశ్రమించె
సలిలనిజదీర్ఘతా తనూకృత నిశాప్ర
హరము లగుసట్టిగ్రీష్మ వాసరములందు 97

మ. నవధూళీపరివీతా నఘానరిత నానాదిక్కమై భానువై
భవధూతాతతవారిపూర మగునబ్బల్ వేసవి న్యావనీ
యువధూ సౌధ శిఖావళావళుల నాట్యం బాడఁ జేయున్ దివిన్
దవధూమధ్వజ దహ్యమాన గహనోద్యద్భ్రమ ధూమ చ్ఛటల్. 98

ఉ. వేసఁగివెట్టఁ గాగ్రఁగి పృథ్వీతల మంత యు వేఁడిమ గలం
బై పెనుఁ లీనఁ బారిణిసివహంబులు లాజలు ప్రాలెఁ బేలఁగా
నాసమయంబునన్ శరణమై యొకకొందలఁ బోరెచె ధాత్రిపై
నాసవపానకేలి దవశాల్మలిముఖి కుచకుంభ శైత్యముల్. 99

వ. తత్కాలంబున. 100

క. శ్రీరంగవిభుని సేవకు
సారాంగన లవనిఁ బణ్యసతు లైరో నా
హారాంగబలము లై తగు
వారాంగన లుండు రంగవసతి ననంఖ్యల్. 101

దేవదేవి యను వారాంగన వృత్తాంతము

సీ. వలరాజు శృంగారవనములోఁ గ్రొమ్మావి
కందర్ప మాయలకుందుకోవి

చిత్తజన్ముఁడు విటశ్రేణి కిచ్చిన యీవి
మదనసామ్రాజ్య సంపదలదీవి
కమలాతనూజ రాగిరసంపువడబావి
జలజాస్త్రు కెక్కెంపు సన్న కావి
పుష్పకేతనువల పులయేటినడుదీవి
శంబరారాతియాగ్గనపు తీవి
దాని సౌందర్యమున కీవిధాతసృష్టి
సరి సమం బేను జోడన్న సతులు గలరె
పచ్చవిల్కానితో నల్లి వచ్చె దంగ
భూవసతి నున్న రతిదేవి దేవదేవి 102
గీ అనఁచు హిమశైల సేతు మధ్యమునఁ గల్గు
ధాత్రిజను లెల్ల వినుతింపఁ బాత్రిమవ్య
విటమృగాఖేట పర్యటద్వ్రమరుబాణ
ముక్తమాయూరుఁగి యమోఘహనాంగి 103
గీ. ఆతరుణియుక్క యవాలునృత్యగీతవాద్య
కళలపెన్నిక్కవలరాజు రంచుధరక
ధరనహిం ప్రతిదాని సౌందర్యమునకు
నహితశృంగారరసవేణి మధుర వాణి 104
గీ. అద్ధి నయ్యక్కయును జెలియలును నృత్త
గీతవాద్యనిరూఢిఁ బ్రఖ్యాత మైన
మేళ మొనరించుకొని ప్రౌఢి మెలసి చోళ
విభుని నిచులాధిపతిఁ గాంచువేడ్క నరిగి
గీ. కాంచి రయ్యంతులంభోధి కాంచిరమణి
కొప్పుమాణిక్య మనపోల్కి కొప్పుదాని
దంభదైతేయ కుంభిమర్దనక పర్ద
మండలీఖండ విధుసుధామధుర మధుర 106

సీ. వేదశాస్త్ర పురాణ విహితనానా కళా
శ్రేణి పారాయణక్షోణి సురము
ప్రధనమర్జయ రిపూన్మథ నవిశ్రుతశౌర్య
నాన్య సామాన్య రాజన్య వరము
వాణిజ్యకృషిపశుత్రాణనిర్మలధర్మ
జీవికాధనికోరుభూవిసరము
జన్మప్రభృత్యగ్రజన్మశుశ్రూషాతి
విపులవిజ్ఞానశూద్రపరికరము
నిరతసేవాగతాష్టదిగ్ధరణిపాల
తతనివాసార్థభర్మనిర్మితసదీన
జీవమణిసౌధయూథశోభావిరాజ
మానశాఖానగర మమ్మహానగరము. 107

గీ. అట్టిమధురానగరముఁ దొయ్యలులు చేరి
వెసఁ బ్రవేశం బొనర్చి యవ్వేశ్యవాటి
గోత్రశాలల విడిదిగైకొని వసించి
రంత నరుణాంశుఁడును బశ్చిమాద్రిఁ దఱిసె. 108

ఉ. రాగము నిండె నంతఁ దిమిరంబులు పర్వె ననంతరంబు తా
రాగణ ముల్లసిల్లె నుడురా జొదవెన్ దరువాతఁ జంద్రికా
భోగము సాఁగెఁ బిమ్మట బుభుక్షులు దీఱెఁ జకోరపఙ్క్తికిన్
జాగరణం బొనర్చెఁ బటుసాంద్రమధూళికలై కుముద్వతుల్. 109

క. ఈవిధమున నయ్యామవ
తీవైభవ ముప్పు మిగుల దృష్టించుచు ని
ద్రావశత శయ్యకుంజను
కైవడి రేరాజు గ్రుంకుగట్టున కరిగెన్. 110

ఉ. ఆయెడలఁ దూర్పు తెల్ల నగునంతన శుక్రుఁడు దోఁచెఁ దారకల్
చాయలఁ జిల్లగింజ లయి జాఱెఁ బకయుధకోటి కొక్కురో

కో యని మ్రోసె నద్దమునఁ బ్రిత్తిమై శశి తారతో సంజకెం
పాయితమయ్యెఁ బ్రాచి నుదయాచల మెక్కెఁ బయోజబంధుఁడున్

వ. అంతకమున్న మేల్కాంచి సమయోచితకృత్యంబులు దీర్చి. 112.

సీ. మంగళమజ్జన మొనర్చి నఖరేఖ రేఖగాఁ
గమ్మకస్తూరినామమ్ము దీర్చి
సునుపుగాఁ దల దువ్వి సవరకొండెలు దాల్చి
గోలు వైనకోకకొప్పులు ఘటించి
సొమ్ములు నెమ్మేన నెమ్మిగాఁ గీలించి యుం
దంబు గాఁ దాకిగొండె మలఁది
పాపిడింగు వైవైవన్నియల గుబ్బ వలె
ఎంపుమాను గుపెల్వాలు ధరించి
కప్పురపుఁదావి చిలుకు బాగాలొసంగి
యుడపకత్తెలు తెలనాకుమడుపు లొసఁగ
నందియలు మ్రోయ నాస్థాని కరుగుదెంచి
రింతు లలకంతు పట్టంపుదంతు లనఁగ. 113

క. భూరమణుఁడు కొలు విచ్చి హ
జారమ్మున నుండునట్టిసమయ మెఱిఁగి యొ
య్యారంబున నభినవశృం
గారంబులు మెఱయఁ జని ప్రగల్భత మీఱన్. 114

దేవదేవి మధురవాణీసహితయయి రాజసభ కేగుట.

మ. విధుబింబాస్యలు గాంచి రున్నతచలద్వీచీసముద్యద్విలా
సధురాంచల్లవణేక్షుసారమదిరాసర్పిర్దధిక్షీరనీ
రధినీశానుచరత్న రత్నరశనారాజత్కటిస్ఫారవి
శ్వధురారక్షణదక్షిణాభుజవ్యాళేంద్రుఁ బోళేంద్రునిన్. 115

వ. కనివసంతసమయమువిశదస్వర పికస్వరమాధుకరమాధురీణ నిరాఘాట
చాటువాగ్వైఖరీసుధాసారంబునం దత్సభాగారంబునందై వారఁగై వా
రంబుగా వించితకీయుద్దేశంబునను చిత్రప్రదేశంబున నాసీనలై. 116

చ. సనకరవీణె గైకొని భుజంబున నొంపొంక కాయ మున్నిడాం
కవనతి నొక్కు-కాయ ముయుఁ దగం బొనఁగించిన రెంటిసందున
కువలయపత్రనేత్రికుచకుంభము పొల్చు ధృతోత్తరీయమై
గవిసెనతోడి కాయగమకంబునఁ దత్సదృశోజ్జ్వలాకృతిన్. 117

సీ. శ్రవణసంకుమనంబు పధించి మునివేల
స్వరకరితిఁ దైశ్చిగ మెఱుఁగు సేయుఁ
శ్రుతులు విజ్ఞప్తైనక ద్రుత్తి బిగవుగాఁ
బెసించి గిటగిట బిరుడ ద్రిప్ప
నోట నూనంబుగాఁ బాటలోపలఁ దేల్చి
చిత్రవేలఁ దాళసంఘటన నడుపు
బరఁగించు నవ్వటప్పటికిని గద్దెపై
గొంటసం బైన కేళిఁగంటిచూపు
పొనఁగ నిజహస్తములను నింపొలయుఁ జిరి
భంగి వినిపించు గీతప్రబంధతతులు
చేతనాచేతనములు సంప్రీతిఁ గరఁగఁ
జంచలేక్షణ వీణవాయించునపుడు. 118

క. ఏణాయతలోచన స
ప్రాణాయతచిత్రగాత్రపాంచాలికయై
వాణియ యీరూపోయన
వీణియ వాయించె నొగిఁ బ్రవీణత మెఱయన్. 119

వ. అంత నమ్మహీకాంతుం డెంతయు సంతసిల్లి యయ్యింతుల కుడుగ
రలొసంగి విడుదుల కనిపిన దేవదేవిం జూపి మధురవాణి మహీ
జాని కిట్లనియె. 120

ఉ. బాలిక రంగశాయికిఁ బాత్ర నృపాలవరేణ్య నీవు చూ
పాలికి రంగశాయివి కృపామతి నానతి యిమ్మటంచు మాపునం
గేలికి నాట కన్న నృపకేసరి యట్లయొసంగ భూమిభృ
న్మౌళికిఁ గేలు మోడ్చి చని మాపటికొల్వున నావిలాసినుల్. 121

వ. నర్తనసన్నాహంబునఁ దదనుకూలం బైనమేళంబుతోఁ జనుదెంచి నృపాలునిం గాంచి నిజోచితస్థానంబున నిలిచిన. 122

చ. అరుదుగ వాద్యవిద్య బిరుదందినవాయికకాండ్రు లత్తుకుం
గరములు రెండు నొక్కసరిగా మురజంబులు మ్రొట్టి దిమ్ముగన్
స్వరయుగఁ జేసి కాంస్యరవము ల్వెలుఁగ న్నియతావధానులై
సరి వినిపించి రుక్తగతి జంపెను వాద్యటుముఖ్య తాళముల్. 123

వ. అంత. 124

క. రంజిత పదమంజీరక
శింజితము చెలంగ రంగసీమ నిలిచి పు
ష్పాంజలియు వసుమతీపతి
కంజలియు నొనర్చి సభికు లభినుతిసేయన్. 125

క. లోలసమీరకిశోరక
లాలనవిస్ఫూర్తి క్రియాచలాచల దీప
జ్వాలిక పోలిక నిలిచెన్
బాలిక నృత్యాదిఁ దత్సభాగారమునన్. 126

వ. ఇట్లు నిలిచి. 127

మహాస్రగ్ధర. రవణింపన్ మువ్వురం బైరవణి
మలహారుల్ ఢాకితాడంబరసహా
రి విజృంభింపంగ రంగోర్విని బిరుదు
ఫచారించి యచ్చాటుకారుల్

న వృషప్ప పాత్రిరాయా యహాహ
బళి బళీ యంచుఁ బెల్లెచ్చరింపన్.
రవళి స్ఫూర్తించెఁ గాంస్యారవము
రజముఖాగావ భావానువృత్తిన్. 128

సీ. నాగస్వరంబు గానము భుజంగియుఁ బోలె
గీత మంగమున నంగీకరించి
హస్తవిన్యాస ప్రశస్త విభ్రమముల నయ
మొప్ప నర్థాభినయముఁ జూపి
వివిధ వీక్షణ విలాస విచిత్రనటనలఁ
బాటించి భావంబు తేటపఱచి
చరణనూపుర ఘూణాం ఘూణాది నాదంబులఁ
దాళమానము కీలితంబు చేసి
లాస్య మొనరించె నక్కమలాస్య యప్పుడు
కోపు కోపున దొరలెల్ల దోఁపు లొనఁగ
నాయకుఁడు మెచ్చి బళి బాపురే యటంచుఁ
గట్నములు పైఁడికోకభాగాలు నంప 129

వ. అంత. 130

సీ. సవ్యహస్తాంబద్ధ చంద్రాభినయముతోఁ
గా నంటి కటితటిఁ గదియఁ జేర్చి
కొనగోళ్ళ నుదుటఁ గ్రమ్మిన లేఁ జెమట మాటి
మాటికిఁ దిగిచి పో మీటికొనుచుఁ
జనుకట్టు విప్పఁ జుట్టును ఘనస్తనకాంతి
చల్లించి యురముపై సెల్లి విరియఁ
గోపఘూర్ణిత మైన కొండమనాగము వోలె
నలఁత నిట్టూర్పు లందంద నిగుడ

నలసవళితంబు లైన కటాక్షవీక్ష
ణాంచలంబులు యువధైర్య కంచుకములు
చించి చీకాకు పఱిచి విసంచుఁ జేసె
రామ నర్తనకేళీ విరామవేళ. 131

మ. అపు డాచోళ వసుంధరాధిపతి నానానర్ఘ్య భూషాంబరా
దిపదార్థప్రకరంబు త్యాగమహిగా దీనారము ల్వేయు నూ
టపదారుల్ గృపచేసి పంపినఁ బ్రహృష్టస్వాంత లై కాంత లా
నృపతిం గేలు మొగిడ్చి వీడుకొని నిర్నిద్ర ప్రయాణంబునన్. 132

గీ. నిజపురము చేర వచ్చి తన్ని కటభూమి
విపులతర మైన యొక వటవిటపినీడ
నెండవడి శాంతి మగుదాక నుండి రచట
నచటఁ దమలోన ముచ్చట లాడుకొనుచు 133

చ. తరణికులీన శ్రీనవసు ధాసురనంద నజీవనూనుతో
ద్ధరణ రణప్రచారణచురధామపునః పరిపూరణోదితా
పరిమితపుణ్య పుణ్యజనభంజన భంజన బద్ధకంకణ
స్ఫురితభుజాగ్రి జాగ్రదవబోధ సుఖామృత సింధు బాంధవా. 134

క. దివిజ కిరీటి తపదప
ల్లవ సేవానిరత భరత లక్ష్మణ శత్రు
ఘ్న విభీషణ రవినందన
పవన జయువరాణ్ముఖాప్త పరివారజనా 135

మాలినీవృత్తము.

దశరథకులదీపా ♦ తథ్యపథ్యానులాపా
విశదగుణ కలాపా ♦ వేదవేద్యస్వరూపా
యశరణగణగోపా ♦ హవ్య వాహ పవిత్రాపా
సశరశరధిచాపా ♦ సాగరోత్పన్న కోపా.

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర
శ్రీరామచంద్రకరుణాతిరంగితవైభవ సారంగునృసింహ
మంత్రిపుంగవతనూభవ పరిచితభగవద్భాగవతకైంకర్య
విధాన తిమ్మయాభిధాన ప్రణీతంబైన
వైజయంతీవిలాసం బనుమహాప్ర
బంధంబునందుఁ బ్రథమా
శ్వాసము.

# వైజయంతీవిలాసము

అను

# విప్రనారాయణచరిత్రము.

———:)o(:———

## ద్వితీయాశ్వాసము.

క. శ్రీమదయోధ్యాపురవీ
ధీమానుషవిగ్రహప్రతీతాశ్రితలో
కామితఫలదాయక సా
త్రామణధరణీరుహేంద్ర రఘుకులచంద్రా! 1

వ. అవధరింపు మంతఁ బ్రొద్దు చల్లనగుటయు మేళంబు సాగం బనిచి యారామ లారామలక్ష్మీప్రియయాళు లగుప్రియాళులు నవంధ్యసౌగంధ్యవాసితసమీరణంబు లగుసమీరణంబులు ననవరతమును ప్రవర్తనవర్తకీనర్తకఫలనారంగంబు లగునారంగంబులును నవనీతలసురసాలంబు లగురసాలంబులును సతీమృదులఫలాపహాసితవనితాలికుచంబులగు లికుచంబులును నమృతమయూఖశేఖరస్వీకృతమాలంబు లగుతమాలంబులును నార్యాశిరోధార్యమాణనవమాలిక లగు నవమాలికలును నంగనాజనకర్ణపూరంబు లగుకర్ణపూరంబులును నాత్మీయకుసుమమాలికావికాసోపమానమేరువులును నభినవప్రసూనదామవ్యామోహితయువకులంబు లగువకులంబులును నాదియైనమేదినీరుహంబుల భానుమంతునికిరణంబులకుఁ బ్రవేశంబు లేక త్రైలోక్యజైత్రయాత్రాసమారంభవిజృంభమాణసేనాడంబరశంబరారిసుహృద్యానం బగునుద్యానంబు నవలోకించుచుఁ జని చని. 2

సీ. అనిమిషాధీశునందనవనంబునుఁ బోలె
మందారకల్పద్రుమహిత మగుచు
బాణవైరికుమారుతూణీరమును బోలె
నవపుష్పకాండసనాథ మగుచు
వనజనాభునిసుదర్శనచక్రమును బోలె
దివ్యబృందావనోద్దీప్త మగుచు
గగనగంగాతరంగప్రవాహము వోలె
నవిరళామృతఫలోదార మగుచుఁ
ప్రోషదివ్యవధూముఖాబ్జమును బోలెఁ
జారుతరకీరమనువాక్ప్రచార మగుచు
నలరు నవిప్రనారాయణార్యపుష్ప
వాటి సంకల్పభవపటవాసవాటి 3

వ. కాంచి యందుఁ బ్రవేశించి తన్మధ్యప్రదేశంబున. 4

దేవదేవీమధురవాణులు విప్రనారాయణుని గనుట

సీ. ప్రతిమాసవపనముండిత మైనమస్తంబు
పెడతలఁ దూలాడుపిల్లసిగయుఁ
దులసినెత్తమ్మిపూసలకొప్ప పేరులు విపుల
రంధ్రము లైన వ్రేలఁ జెవులు
నడువీధి గలనిల్వునామంబుపట్టెలు
శోభితం బగుతిరుచూర్ణరేఖ
పెన్నాలిత్రాటఁ గీల్కొన్న కౌపీనంబు
వితతంపునీర్కావివేష్టువులును
గలిగి పద్మాసనస్థుఁడై కన్ను మోడ్చి
భగవదారాధనైకతత్పరత నున్న
శ్రీమదష్టాక్షరీమంత్రచింతనాప
రాయణుండై నవిప్రనారాయణుండు. 5

వ. ఇట్లున్న. 6

క. కాంచి యనుస్థానము మూగి
యుంచి యరుగునట్టివేళ నెదుట నిలిచి యా
చంచలలోచన లతనికిఁ
గించిద్విస్తారమునఁ జే మొగిచి మ్రొక్కుట యున్. 7

క. చందురుఁ గనుసరవిందము
చందంబున మోము వంచి సంయమికులసం
క్రందనుఁ డా రామభద్రుడు
బృందమునను చక్కనపుడు పేరుం జనుడున్. 8

వ. అప్పు డద్దేవదేవి యగ్రజ కిట్లనియె 9

ఉ. మ్రొక్కిన నెవ్వఁ మనఁడు మోమటు వెట్టుక చక్కఁబోయె నీ
దిక్కును జూడఁడాయె నొకదీవనమాట యు నాడఁ డాయె వీఁ
డెక్కడివైష్ణవుండు మన మేటికి మ్రొక్కితి మిప్పు డక్కడా
నెక్కడి వెఱ్ఱిబుద్ధిమయి నిద్దుర వోయినవానికిమ్రొక్కుకున్. 10

వ. అని యిట్లునిరాకరించి పలుకునద్దేవదేవిం గనుంగొని మధురవాణి
యిట్లనియె. 11

ఉ. చూచిన నేమి నీవలను చూడకయుండిన నేమి పూజ్యులన్
జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన మీతఁడు బ్రాహ్మణుండు ధా
త్రీచరులందు బ్రాహ్మణుఁడు దేవుఁడు దేవుఁడు నీవు మ్రొక్కినన్
జూచునొ పల్కునో యటుల సుమ్మితఁడు న్సరసీరుహాననా 12

గీ. బ్రహ్మచర్యమును జపంబు నధ్యయనంబు
హరిదినోపవాస మచ్యుతాంఘ్రి
చింతనముఁ దదీయసేవానురక్తియు
సుదతి జగతి నితనిసొమ్ము సుమ్ము. 13

మ. లలనా యీతఁ డశోకవృక్షము రసాలంబు న్ప్రియాళంబు వా
విలియుం బొన్నయు బొట్టుగ న్బొగడ క్రోవిన్ గోఁగు సంపెంగ నిం

దులఁ బోషింపఁడు దోహదంబునకు నింతు ల్వత్తు రన్నంక ని
గ్నల మింతిం తన వస్తునే యితివిద్వైరాగ్యంబు భావింపఁగన్. 14

వ. అనిన మందస్మితసుందరవదనారవిందయై యయ్యిందువదన యగ్ర
జ కిట్లనియె. 15

చ. ప్రకటజితేంద్రియుల్ ధరఁ బరాశర కౌశికులంతవారు స్త్రీ
లకు వశులంతకంటె మిగులం దృఢమై మగకచ్చ గిగ్గఁ గ
ట్టుకొనఁగ నీతఁడెంత శుకుఁడో హనుమంతుఁడో భీష్ముఁడో వినా
యకుఁడొ తలంచుకో సరసిజాయతలోచన నెమ్మనంబునన్. 16

క. ఈవిన్న లింతి తారస
మైనం దాఁ గానె సగాస వాచారి యటం
బ సభ్యవదాఁకా నను
వహాజనవిడంబనములు నుస మోఱుఁగనివే 17

క. ఇటువంటయ్యల కాగా
చిటుకు మనక యుండ సంపెవీఁకటివేళన్
ఘటచేటీవిటులై యి
క్కటకంబునఁ దిరుగువారు కంజదళాక్షీ. 18

గీ. కదిసి చూడ ఘోటకబ్రహ్మచర్యంబు
పింగళాజపంబు పిల్లిశీల
మజగరోపవాస మలబకధ్యానంబు
నక్కవినయ మిట్టినయము లెల్ల. 19

సీ. ముగ్ధేందువదనలముఖవిలాసములకుఁ
జిరునవ్వులకుఁ గాగిలింతలకు
మహిళాజనంబుల మధుర భాషణలకు
వనితల నిశ్వాస వాసనలకుఁ
గలకంఠ కంఠుల కలికి చూపులకును
బాటలగంధుల పాటలకును

మత్తేభయానల మందహాసములకు
మగువలవాతెఱ మధువులకును
నంగనల పాదహస్త విన్యాసములకు
వెంటఁ బరువెత్తు మునివనవృషభతతులు
విషయసౌఖ్య స్వరూప వివేకి యైన
నరుఁడు వశుఁ డౌట యేమి యచ్చెరువు జగతి. 20

క. కిలికించితరసపూరముఁ
జిలికించి కటాక్షవీక్షచే నలినాక్షుల్
తిలకించి చూచినప్పుడు
పులకించక నరుల దేహములు లోహములే. 21

శా. శ్రీరంగేశునకు న్సదా యితఁడు పుష్పశ్రేణుల్ సమర్పించు నీ
హారార్థం బగుఁ గాని పుష్పముని సహజంబౌ దేవతాభక్తిఁ గా
దారామంబునఁ గూలి కెవ్వ రిటు సేయం బంచిరో యీయప
స్మారభ్రాంతిమదాత్ము శీల మనుచు న్సమ్యగ్వచో వైఖరిన్ 22

వ. అనినఁ జెలియలికి నప్ప యిట్లనియె. 23

శా. నీరేజాయతనేత్ర నిందితముగా నీ వాడిన న్నీ దుజి
హ్వారంగంబున నున్న శారద యసత్యం బాడఁగా నేర్చునే
స్మారభ్రాంతిమదంబు లే దితని కెంచం ధాత్రిఁ గాఁగా నవ
స్మారభ్రాంతిమదాత్ముఁ డంచుఁ బలికె న్సమ్యగ్వచో వైఖరిన్. 24

వ. నావుడు నద్దేవదేవి కనుంగొని. 25

గీ. నిర్జితేంద్రియుండు నిష్ఠాపరుం డంచు
నప్ప సారెసారెఁ జెప్పె దీవు
వీనిఁ బ్రతిన చూఱిచి విటుఁ జేసి తెచ్చినఁ
గలదె పందె మనినఁ గాంత పలికె. 26

క. నీవే కా దిప్పురిలో
నేనేశ్యాపుత్రి యైన నీతని విటునిం

గానింపఁ జాలె నేనియు
నా వేశ్యకు నిళ్ళు కట్టియిత్తు నే మాతున్. 27

వ. అనిన దేవదేవి యిట్లనియె. 28

గీ. అప్పరో నీకు నేఁ గట్టియిచ్చు నిల్లు
నెంత మాఁచినఁ గాని నా కగ్గు లేదు
నిన్నుఁ బనిగొనఁగా నాకు నీతి కాదు
వేఱ పన్నిద మొకటి గానింపు మనిన. 29

క. నీ వీవైష్ణవు విటునిం
గానించిన లంజకొనవుగడున విడిచెదన్
గానింప లేక యుండిన
నీవు న్వాడిచెదవ యనిన నెలఁతుక యొప్పెన్. 30

క. తరుణీమణు లిరువురు నీ
కరణిం బన్నిదము నడిపి ప్రస్తుత లీలా
సరణిం బురికిం జేరిరి
తరణియుఁ బశ్చిమయోధకొక్కిం జేరెన్. 31

(సంధ్యాస్తమయవర్ణనము)

క. పెరిగిన చీఁకటి తనుఁ గని
సురిగి యరిగి పడుచునగు చొచ్చిన దానిన్
బొరిఁగొన వెంబడిఁ దాపను
నరిగిన క్రియ నినుఁడు గ్రుంకెను నపరాంబుధిలోన్. 32

గీ. ధాత్రి దినరాజు విడిచి పాతాళమునకుఁ
జనుచు వేలంబు వెలుఁగ జేసిన వెలుంగు
చాయ నెఱసంజ యొప్పెఁ దగ్గియ ధూమ
పటలమును బోలెఁ జిమ్మచీఁకటులు నించె. 33

గీ. అంబరారణ్యమునఁ బ్రవృద్ధంబులైన
ఘోరతిమిరతమాలభూమీరుహముల

దట్టముగ నల్లుకొని పూచినట్టి మొల్ల
విరులనాఁ బొల్చెఁ దార లయ్యురులయందు. 34

గీ. వెల్లిచెఱకుఁగోలవింటిబద్దను మల్లె
తీవెనారిఁ జేసి భావభవుఁడు
పఱచుపువ్వుఁబోండ్ల పెఱచి ... ల న్మొత్తి
విరులతూపు లేసి మరులు గొలిపె. 35

వ. ఆసమయంబున. 36

చ. పసవడి జారకామినులపల్కులు జారులకుం దగియవా
క్సరణులు జారకాంతలకు సన్నుతిగా వినిపించుచుం బొరిం
బొరి నభయానునాగరసపోషణులై వెస నింపు సందునుం
దిరుగఁడు రానుఁగ్రోవులగతిం బురవీథుల శంభళీసతుల. 37

ఉ. కట్టనికానివేశములు గోష్ఠతలంబులు తక్కుగేహపూ
దొట్టులు పాడుగోడలు నదీసదనంబులు నిష్కుటంబులున్
గట్టికసంతము ల్పనులగాడిమఱుంగులు గుళ్లపంచలు
నట్టనియొండ్లు జారులకు కార్యసమాచరణైకసిద్ధికిన్. 38

వ. తత్ప్రదేశములందు. 39

మ. అనుగంధాంగవిలేపనం బనఖండతాంబూలం బతాంబూలము
ప్రసవాలంకరణం బను క్కనుణితారావం బశయ్యాంకలు
బనుఖస్వాప మబంధనైపుణ మనఃప్రాప్తగనంతోషనం
బసిధారాటము నైన జారరతికృత్యం బత్తఱి న్వర్తిలెన్. 40

మ. తపులై యేలినవారినిత్యగృహకృత్యం బంతయుం దీర్చి తేఁ
కువతో నిండ్లకు వచ్చునప్పటికిఁ బేరోకుఁ జక్కనై రెండుమూఁ
డువిడేలాకులు వోకలుంగొని విడేలున్గోడపైఁ దత్కుటీ
భవనప్రాంగణసీమఁ ద్రిప్పురుదు రంభఃకుంభచేటీవిటుల్. 41

క. ఆతఱిఁ బ్రహ్లాదనము
స్ఫీతంబై కువలయంబు విలసిల్లెనవ

ద్యోతసటాఘటలుండై
శీతాంశుఁడు పొడిచె నారసింహుఁడు పోలెన్. 42

గీ. దితిజరక్తారుణనృసింహదివ్యమూర్తిఁ
బోలి యొప్పారెఁ బొడుపుఁగెంపున విధుండు
తద్విశాలాంకతలదైత్యతనువు వ్రాలె
లాంఛనం బొప్ప నస్త్రాడలంబునందు. 43

చ. అనిమిషమండలీశిరవితాభ్రధునీసలిలాభిషేచనం
బున విమలాంగుఁడై నృహరిపోల్కి సుధాకిరణుం డనంతరం
బునఁ జెలు వొంది దత్సలిలపూరము రోదసిఁ బిక్కటిల్లెనో
యన బలితంపువెన్నెల లజాండవిభాగము నిండ నత్తఱిన్. 44

సీ. చెలువ గట్టించిన మొలఁ గొంతఁ గట్టి
యోసగము పైవల్లెవాటుగ నమర్చి
పనిఁ బూని రేక దిద్దినకన్బొమల నంటం
గస్తుతావుల కదంబమ్ము గలఁది
లీలగా నూరుదోర్మూల భాగమ్ములు
వాసించు గోవజవ్వాదిఁ దుడిచి
తమరాకు ప్రియుల కొంతయు నోల వినరా
సాళించు కట్టుపాగాలు పెట్టి
చుట్టుపువ్వులసిగలు కస్తూరిబొట్లు
నందితాయెత్తులును సంపగందములును
గలిగి నవయవ్వ లగుకోడెకాండ్రఁ గూడి
విటులు విహరింతు రప్పేటి వేశ్యవాటి. 45

వ. మఱియును.

సీ. అలకము ల్మాటి యొందలపాగ చుట్టి
పై నడ్డకట్టు రుమాలుగడ్డ కట్టి

చెవులకమ్మలపట్టఁ జవుకట్లు మేలినీలాల
పోఁగులజోళ్ళు గీలుకొల్పి
యరచట్ట దొడిగి మైనడ్డంబు దిగటంబు
వలిపెదుప్పటి వల్లెవాటు వేసి
నిటలభాగమునందు నిడుపోఁగ తీరుగా
మల్లెపూమొగ్గ నామంబు దీర్చి
ద్రవిడపరిచారకులు వ్రాలెఁ దరుణవేశ్య
లడపములు పూని రాఁ గొంద ఱవ్వేలంది
వెన్నెలం నారజపుఁబీఁకవన్నె లలరఁ
గంతు గురుపల్లకీసేవ గాంతు రందు. 47

ఉ. కొందఱు సహ్యజాజిరకోమలసైకతవేది కావలిఁ
గొందఱు చంద్రకాంతమణికుట్టిమ కేలిగృహాంగణంబులన్
గొందఱు మందిరోపరిక కుప్పరిపాలిత వృక్షవాటికా
ళిందముల న్మనోజసుఖ లీలలఁ దేలిరి వార లత్తఱిన్. 48

ఉ. తూరుపు తెల్లవాఱె శశి తోయధిపాశకుఁ జేరె వెన్నెల
ల్తారలతోన జాఱెఁ గుముదంబులు నిద్రలఁ గూరె జక్కవల్
గేరెఁ బ్రసూన సాయకుఁకి న్బని దీఱె దిగంతరంబులం
దారెఁ జకోరసంఘము లుదారత మీఱెను సాంధ్యరాగముల్ 49

వ. అంత.

## సూర్యోదయవర్ణనము.

మహాస్రగ్ధర. ఉదయక్షోణీ ధరాధ్యాధ్యుషి
తపిశిత భుగ్వ్యధ యూధాగ్రిహోద్య
త్కదనక్ష్మాదేవ దత్తార్ఘ్య జలకులిశ
సంఘాత పాతక్షతద్రా
గ్దవ స్సందేహ దేహాసురదురు
మధురక్త ప్రభామండలీకుం

దుదయించెన్ భాస్కరుం డత్యుపరి
దృఢసముద్యోత శోభాస్కరుం డై. 51

వ. అప్పుడు. 52

గీ. విప్రనారాయణార్యుని విటునిఁ జేసి
తెత్తు నని పంతమాడిన దేవ దేవి
కనక మణిభూషణ సుగంధ గంధమాల్య
సుపటశృంగార మెడలించి కపటలీల. 53

దేవదేవి విప్రనారాయణుకడ కేగుట.

సీ. నడిముక్కుమీఁద సన్నపు నాభినామంబు
నడుమ మంజిడి కావి నిడుదరేఖ
యలఁతివీనుల విచ్ఛోకుల దుద్దులు
సిగవేసి ముడిచిన చిన్నితులసి
జనుదోయి నిఱియఁ గట్టిన చుట్టుపయ్యెద
కొత్తదోమిన దంత కోరకములు
త్రికముపై నెగఁగట్టు దిగఁగట్టుదువ్వల్వ
నేలపైఁ జీరాడు త్రేలుఁగచ్చ
కంఠపార్శ్వంబున నగంబు గానిపించు
తులసి తామరపూసల వలుదసరులు
పూని నిక్కంపు దాసరిసాని వోలె
విప్రనారాయణా రామవీథిఁ జొచ్చి. 54

వ. తదీయ మధ్యప్రదేశంబునందు. 55

క. అమ్మగువ గనుంగొనియెన్
ముమ్మఱముగఁ బట్టె నామములు మే నెల్లం
గ్రిమ్మికొన నుట్టిఁ బెట్టిన
గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతనిన్. 56

గీ. విప్రనారాయణుని మాల్యవిరచనావ్య
సనపరాయణుఁ జూచి యచ్చటనె పుడమి
నుదురు సోఁకఁగ మ్రొక్కి యయ్యెదుట మోడ్చుఁ
గేలుఁదో నున్న వేశ్య దాసురాలిఁ జూచి. 57

క. ఎయ్యది కుల మెయ్యది పే
రెయ్యది నీనామధేయ మిచ్చోటికి రా
నెయ్యది ప్రస్తుత మనినం
దొయ్యలి యాబ్రహ్మచారితో నిట్లనియెన్. 58

చ. అకలుష మైన తావక వనాశ్రమభూమికి శంక లేక హీ
నకులుల కెల్లు రాఁ దగు మనంబున నుంచకుఁ డట్టి దేను శూ
ద్రకులము దాన నందును వితంతువు గా నొకరింట దాసిఁ గా
నొకమగనాలిఁ గాను దగు లొం దేవ లేదు తనంతమానిసిన్. 59

సీ. ధర వర్ణముల కెల్ల గురువు బ్రాహ్మణుఁ డని
యఖిలశ్రుతులుఁ బల్కు నదియ కాదు
బ్రహ్మనిర్మిత మైనపరమధర్మము
శూద్రజాతికి బ్రాహ్మణచరణసేవ
యట్టిబ్రాహ్మణులందు హరిభక్తులు
త్రిలోకపావను లాహరిభక్తులందు
వైష్ణవు లనఘులు శ్రీవైష్ణవులందు
విజితేంద్రియుండు శ్రీవిష్ణుమూర్తి
యిన్నిగుణములు గణుతింప నిపుడు స్వామి
వలనఁ గలవని మీతిరుపళిఘు లాశ్ర
యింప వచ్చితి ననుఁ గటాక్షింపు స్వామి
నాథ యెవ్వరు లేనియనాథ ననిన. 60

తల్లి దండ్రి యన్న దమ్ము లెవ్వరు లేక
యొంటి నింటనుండి యుబ్బెపడి తె

యింతి యింతకాల మెం దుండితి విరక్తి
కిని నిమిత్త మేమి గలిగె చెప్పుము. 61

వ. నావుడు నయ్యతివ యిట్లనియె 62

శా. స్వామీ యే నని విన్నవింతు నతికష్టం బైన నా జన్మ మీ
భూమిన్ నేఁ బడినట్టి పాట్లు శునకంబుల్ సూకరంబుల్ సహో
గ్రాముల్ పడ్డది లేదు మీ రనఁగ నా శ్రీరంగనాథుండు దో
ర్దో మీ ముందఱఁ జెప్పినన్ దొలఁగు మద్దోషంబు నిశ్శేషమై 63

వ. ఆకర్ణింపుము. 64

సీ. వెలయు నేవీడు నిస్తులధర్మమహిమచే
ధాత్రి సత్యవ్రతక్షేత్ర మనఁగఁ
ప్రవహించె నెందు వేదవతి పేరిట
బ్రహ్మదేవునింటి సరస్వతీస్రవంతి
కావించె నెచట నిష్కామధర్మమహితుఁడై
హరిగుఱించి విరించి యధ్వరంబుఁ
జవి చూపె నెవ్వాట సవనాగ్నిహుత
సహోహుతిహావిస్ఫార మబ్జోదరుండు
కటకమాత్రంబె యది విశంకటజలగ్ర
హగ్రహణవిగ్రహోన్ముక్తహస్తివరద
చిరదయావాలమోక్షలక్ష్మీవిశాల
కటితటీనూత్నకల్యాణకాంచి కాంచి. 65

వ. అందు. 66

సీ. కలహంస కర్పూరకలిక పద్మావతి
మందారవల్లరి మధురవాణి
సౌందర్యలహరి పుష్పసుగంధి చిత్రాంగి
కాంచనమాలిక కనకరేఖ

రాజమోహిని కుమారసరస్వతి సుశీల
మదనాభిరామ మన్మథకఠారి
మంజుభాషిణి భానుమతి రమాతిలకంబు
కామమంజరి చంద్రికళ యనంగ
భూమిసలిలాగ్ని పవనార్క సోమకామ
విధినుధారసముపితటిద్విబుధమర్త్య
జనిత మగునచ్చరకులంబునను జనించి
వారసతు లుంద్రు సారశృంగారవతులు. 67

గీ. అందు నొకవారసతిపుత్రి నై జనించి
వృద్ధిఁ బొందితి దేవదేవి యనుపేర
నభ్యసించితి బాల్యంబునందు నృత్య
వాద్యసంగీతసాహిత్యవిద్య లెల్ల. 68

మ. ఎలమిన్ శైశవయౌవనాంతరవయోహేలావిలాసంబు మై
నలరన్ గన్గొని జ్యోశ్యు లిచ్చినశుభోదంచన్ముహూర్తంబునన్
జెలిమిన్ భూసురవృద్ధబాంధవజనాశీర్వాదపూర్వంబుగాఁ
దలిమం బెక్కఁగఁ జేసెఁ దల్లి నను నుద్యన్మోదమత్తల్లి యై. 69

క. క్రొన్ననవిల్తుఁడు నాకను
సన్నుల వత్తిల్లు సురతసామ్రాజ్యగతిన్
కన్నెఱికంబుల వలపుల
మన్నెఱికం బెఱిఁగి విటుల మహిఁ బనిగొంటిన్. 70

ఉ. పంకజనాభు హస్తిగిరిభర్త భజింపఁగ వచ్చి నాకు నా
తెంకణకొంకణద్రవిళదేశనృపాలకు లంటుకాండ్రు లై
కంకణముద్రికాళి కయికానుక లిచ్చి వసింతు రింట నా
యంకణభూమిఁ బల్లకులు సందలముల్ వడిగాపు లుండఁగన్. 71

ఉ. కిట్టున నొండొకళ్ళు తమకే తమకే పిలుమంచుఁ బైపయిన్
గొట్టెలు పాడివైరములు కోకలు రూకలు ముందుముందుగా

వట్టుగ నిచ్చి వచ్చి తలవాకిలిఁ గాతురు రేతిరిం బగల్
గుట్టువయస్సుమల్లరపుఁగోఁడెలు సైరికరాట్కుమారకుల్. 72

గీ. వైష్ణవోత్తమ మీవంటివారియెదుట
నాత్మసంస్తుతి నీతి గాదైన వినుము
నాఁటిదినములయందు మన్మందిరమున
సంతతంబును గనకవర్షంబు గురియు. 73

గీ. అట్టిగడన విడిచి యావని భిక్షావృత్తి
నేల తిరిగె దంటి వేని వినుము
నలువసృష్టిఁ గలుగుకులములలో నెల్లఁ
గాకులంబు లంజకాకులంబు. 74

సీ. అర్థప్రమోషణాయత్తంబు చిత్తంబు
బహుళమృషాభాషణాభ్యసన రసన
యాజన్మపక్వేతరాహారములు కరములు
ప్రచురహేయాశనభక్షి కుక్షి
సంతతాన్యాయప్రచార మాచారంబు
మతకంబుమాయలమనువు తనువు
సకలవర్ణోచ్ఛిష్టసదనంబు వదనంబు
వితతకుతర్కాభివృద్ధి బుద్ధి
యంగజవ్యాధిఁ గముపుచ్చినట్టి విటుల
యాత్మజలపూరముల తెట్టు వల్లపట్టు
హేయభాజన మెన్నిటు నెన్ని చూడ
వేశ్యజన్మంబు జన్మమే విప్రవర్య! 75

చ. ఎటు గణుతింప యోజనము! లేఁబదికోటులు భూమి దీనిలో
నటు తుహినాచలేంద్రమున కవ్వలి వన్నియు దేవభూములే
యిటు హిమసేతుమధ్యమున నెందులఁ డాఁ బరికించి చూచినన్
విటులకు సత్యశౌచములు వేశ్యకు నీమము లే దొకింతయున్. 76

ఉ. ఒక్కనిఁ బిల్వ నంపి మఱియొక్కనిచేతఁ బసిండి పట్టి వే
ఱొక్కనియింటి కేఁగుచు మఱొక్కని నానడుచక్కి నొక్కచోఁ
బొక్కిలి దాఁచి కూడ భ్రమఁ బొందె విటుల్ దెలియంగ లేరు గా
కెక్కుడిసత్య మేడవల పెక్కుడి నేమము వారకాంతకున్. 77

ఆ. మమత మూసవిటులు మాన రితరు లాక
వెలపొలంతి కెందు వలపు గలదె
సజ్జ గలిగె నేని తజ్జాతివలపును
జాతివలపు నొక్కరీతి దలఁప. 78

ఉ. మేఁతలు మాంసముం జమురు మెత్తనియన్నము గట్టిపెట్టువా
బూఁతలు గంధముల్ కపురముల్ మృగనాభియుఁ గాక వేశ్యకుల్
మేఁతలు పూఁత లన్నవి గణింపఁగ మందులె తారు మందులై
చేఁతలు కూచిమారములు సేయుదు రింతియ కాక దుర్విటుల్. 79

క. సర్వవశీకరణజన
హృద్యశుభాకారవిభవ మెన్నఁగ నేలా?
ప్రద్యుమ్నుఁ డైన వాఁడే
ప్రద్యుమ్నుఁడు జగతి వారభామల కెందున్. 80

చ. తలనిలువన్ధ మిచ్చినను దాము కులస్థులు కాని హీనులన్
బిలువ మటన్న నేమములు భేషజముల్ వెలయాండ్రు పిల్తు రే
కులజుల నైన నున్న తమకుం బ్రకృతంబుగ నిచ్చునట్టిరో
వెల కధికంబు నొక్కయరవీసము దాను జేతి కిచ్చినన్. 81

క. ఆపల్కు లాలకించినఁ
దీపొల్కుచుఁ గురియుఁ గమ్మదేనియ పోనల్
లోవలఁ బరికించిన నీ
లోపలసదృశములు వారయోషాతతికిన్. 82

గీ. ఆవల రో వట్టి యొంత రే యైన నిద్ర
గూఁతుఁ బోనీదు పోకాకు గొఱుకుకొఱకు

నాఁ డవశ్యంబుఁ బిలిపించు ననువు విటులఁ
దల్లి యల్లుండ్ర వెదబూఁచి ధనపిశాచి. 83

సీ. మునుపు జాగాలఁ జేసిన భుజంగులఁ గన్న
గర్జించి శునకమై కఱవ వచ్చుఁ
నెట్టోకించుఁ దీసికట్టైన బెట్టు చే
రట్టించు విటునిఁ గందర్పుఁ డైనఁ
బానదక్షిణ ముట్టె నేనిఁ దజ్జామాతఁ
బ్రణుతించు విటశిఖామణి యటంచు
ధనవంతుఁ డైన మొత్తనివాఁడు చేరునా
పుత్రిక కొప్పించుఁ బోటివిటులఁ
బయిసిమాలించుఁ దనపిన్నవయసు నాఁటి
పసుపుసుద్దులు దలపెట్టి పాఁతజోలి
నోరు విడివడ్డఁ బచ్చిబూతే రచించు
వివిధమాయామయోపేత వేశ్యమాత. 84

శా. ఏవేళ న్మిటి యేముహూర్తమున మాయిల్ చొచ్చినాఁడో మనో
భావజ్ఞుం డయి సర్వము న్నసుపు నాబంగారు కాళ్ళయ్య జే
జే నెయ్యేడుఁలు రాజ్యమేలు మనుచున్ జేమోడ్పు నీరీతి మా
యావాదంబులచే ధనంబు గొలుచు వేశ్యామాత జామాతలన్. 85

ఉ. ఈ విట రమ్ము మా మ్మమట యే గుఱు తింతియు కాక మాకు నీ
యీవు లిదేమి గుఱ్ఱు విడెమే పదిలచ్చలు వద్దటంటిమా
దేవర చిత్తవృత్తి యొకతీరయి యుండు నిదేమటంచు మి
ధ్యావినయోక్తుల న్విటులయర్థము గొల్తురు వారకామినుల్. 86

గీ. అనఘ వేశ్యావిడంబన ర్తనము లెన్న
నిసుకపాతఱ యీజోలి యేల త్రవ్వ
నప్పుడపుఁగూటికై వసవ్యాత జనించి
నామనసు రోసినట్టిచందంబు వినుము. 87

క. ఆరోహిణి నవరోహిణి
నే రతి రవ డుల్లి విలువ హెచ్చులుగా బం
గారములును దారములు న
పారములుగనే గడించుపర్యాయమునన్. 88

మ. ఒకయేకాదశినాటిరేయి సము లై యున్నట్టిరో నెట్టువే
డుకకాం డెవ్వరు రామిఁ బల్లవుఁ డోకండున్ లేక లోఁ గ్రాఁగి శ
య్యకడ న్నిల్వ సహింపకి ల్వెడలి యాతాయాతరీతి న్మనో
వికలత్వంబున వాడవాడల విటాన్వేషంబుఁ గావించుచున్. 89

ఉ అనిసివేళ విష్ణుభవనాంగణమంటపవేదిక న్సుఖా
సెనత నుండి జాగరము సేయుసుధీజను లర్థదీప్తిగా
భూనుతలీల భాగవతముం బఠియింపఁగ నందుఁ బింగళా
ఖ్యానము వింటి నంటినయఘావలి యావలి కేగ వీనులన్. 90

క. అది విని వేశ్యాభవ మి
ట్టిదకా యని విరితి పుట్టె డెందంబున న
ట్టిద మగునర్థార్జనక
ష్టదురాశావశములు దినంబులన నూరెన్. 90

క. ఆవేశ్య నాకు గురువుగ
నే వేశ్యాత్వంబు మాని యేకాకిని నై
శ్రీవేంకటపురుషోత్తము
దేవాయతనాదిదివ్యదేశములందున్. 92

సి. ప్రద్యుమ్నజనకధర్మస్థాపకత్వమె
సతతంబు నిజకులాచారముగను
పద్మనాభద్వయోపరిదివ్యనామమే
యనిశంబు జిహ్వాకభ్యాసముగను
జలరుహాంబకచిహ్నములె సంతతంబును
బాహుమూలముల కాభరణములుగ

భగవద్విలాసవైభవమె యశ్రాంతఁబు
నంతరంగంబున కాస్థగాఁగ
నవిరళభుజంగశయనసేవానురక్తి
చిత్తమున హాటకాంబరచింతనంబె
కాని తక్కినవాని డగ్గఱఁగఁ బోక
భాగవతముద్ర నొంటి నిప్పాట నుండి. 93

మ. అకలంకస్థితి నాఁటనుండియును సూద్రాన్నంబు వర్జించి మా
ధుకరప్రక్రియ బ్రాహ్మణాన్నమె భుజించున్ లేనిచో సజ్జన
ప్రకరాగారములందుఁ జేయుదు స్వయంపాకంబు శ్రీరంగశా
యికృప న్వేళ్ళ దినంబు లీకరణి స్వామీ నేఁటిపర్యంతమున్. 94

గీ. వారసతు లైన యీసీమ వారివలెనె
మోఁశిమానిసి నైన నేగోడు లేదు
జిహ్వ నాల్గచ్చరాలు నేర్చినకతాన
పసువుఁగూటికి మనసు గొల్పక యుంటైతి. 95

క. అని వనిత యివ్విధంబునఁ
దనకులశీలములఁ దెల్ప దానిని వేశ్యాం
గనఁగా నెఱిఁగి మనంబున
ననుమానము వొడమి వైష్ణవాగ్రణి యనియెన్. 96

క. ఇమ్ముల వేశ్యాసహవా
సమ్ములు శ్రీవైష్ణవులకుఁ జాదం బగునే
మమ్మాన్నవల నే మందురొ
కొమ్మా యీలోకు లెంచుకొమ్మా దీనిన్. 97

ఉ. కాకులు రావిపండ్లు దినఁ జేర శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును సజ్జనచిత్తవృత్తి య
వ్యాకులలీల హాతిగుడివంటిది లోకములోన వేశ్యలుం
గాకులవంటివార లటుగానఁ బ్రమాదము చేర నిచ్చినన్. 98

వ. అనిన నవ్వేదవేదికి దేవదేవి యిట్లనియె. 99

ఉ. ఎండటికైనఁ గొంగు పఱ చెందటికైనను బాస దప్పి మై
నొందటు రోఁత సేఁత లపు డేగతిఁ జేసిన నిచ్చగించుచున్
డెందము హాయిగాఁ గొని గడించినకష్టపులంజెకూడు నా
కిందక రోసి వచ్చితిని సహించుమె క్రక్కినకూడుఁ గ్రమ్మఱన్. 100

క. భోగేచ్ఛ నాకుఁ గల్గిన
నీగతిఁ జరియింప నేటి కింటనె యున్న
న్నాగడె మున్నిటివిటసం
భోగము గాంతలకుఁ దగినభాంతము లేవే. 101

క. నామనసు చూచి విఱిగిన
దీమెయి నీమనసు చూడకే విఱిగిన దిం
దేమిటికి శంక పడ ధా
త్రీమండలిఁ బాలు విఱిగి తిరుగ నతకునే. 102

క. వినవే సామెత మును తన
మనసు పదిల మైన లంజెముం దిరమున నై
నను గాపుర ముండఁగ నగు
ననఁగను నిట్లాడనీకు నగునె మహాత్మా. 103

వ. అని యిట్లొప్పవడం జెప్పిన నప్పలుకులు విని యతండు తన
మనంబున. 104

గీ. రూపమునఁ గుంటి గాదు కురూపి గాదు
వారసతి యై గడించు నీవయసునందు
దేశమున భిక్షమెత్తుకో దీని కేల
మనసు గట్టివిరక్తిఁ బొందినది గాక. 105

విప్రనారాయణుఁడు దేవదేవిదాస్యం బంగీకరించుట

గీ. దాస్యవృత్తికి నిటువంటి దానిఁ జేర్చు
కొనఁ గొదువ లేదు పఱుగు పొమ్మనఁగ నేల

యిది యదృచ్ఛాపలాభ మై యొసవెఁ దోఁట
పనికిఁ జేదోడు వాదోడు పాటు పడును. 106

క. బరిసనముతోడఁ బ్రాక్రొ
క్కరుఁడను బోరలాగి నిప్పె గలిగి సహాయం
బరువురము నైన రంగే
శ్వరు కైంకర్యంబు నిర్విచారత సాగున్. 107

వ. అని తలంచి యమ్మెలఁత కిట్లనియె. 108

గీ. నెలఁత సుకుమార మైనది నీదు మేను
తోఁటపని సేయునెడఁ బ్రసాపాటు మాధు
కరము మాతోడిలంకె నీకరణి నుండ
నోపుదే యన్న నతని కయ్యువిద యనియె. 109

గీ. అనఘ జాత్యభిమాన గేహాభిమాన
లేశములు దాసురాలికి లేవు మాధు
కరము నలవాటె మీవంటిఘనులు దిద్దు
పనులు సేయుటకంటె శుభంబు గలదె 110

సీ. మాలి నెక్కు నేరను గాని పువ్వులు గోయ
దండలు గట్ట వింతలుగ నేర్తు
నేత మెత్తఁగ నేర నింతియ కాని
నేఁ గట్టిగా నీర్మళ్ళఁ గట్ట నేర్తు
ధరణి వట్టి త్రవ్వ నొక్కటి నేరఁగాని
నే మళ్ళచ్చుఁ గట్ట నేర్తు
బరవసాంబునఁ జేసిపని నేరఁ గాని
నే నింటిలోపలిపను లెల్ల నేర్తు
బుద్ధి మతిఁ జెప్పి స్వాములు దిద్దుకొనిన
సేవనికి నైన దాసురా లోపఁ గలదు

అర్థి మాఱటరంగేశుఁ డైననిన్నుఁ
గూర్చి వచ్చితిఁ గరుణ నీ కేర్చు నన్ను. 111

సీ. నిర్వాణరాజధానికి నేగువారికిఁ
జక్కనిత్రోవ యాచార్యసేవ
విరజానదీసముత్తరణంబునకు
మనోజవమైననావ యాచార్యసేవ
త్రిజగజ్జనులకు సతీపతిన్యాయమై
చాగినపాత్రివ యాచార్యసేవ
అజ్ఞానహతుల విజ్ఞానవంతులఁ జేయు
స జీవితీవ యాచార్యసేవ
యాశ్రయించినవారల కర్థి నిచ్చు
విష్ణుసాలోక్యసారూప్యవివిధదివ్య
భోగసామ్రాజ్యవైభవాభోగమహిమ
శాశ్వతంబైనకేవ యాచార్యసేవ. 112

గీ. అనిశ మాచార్యసేవ గల్గినజనులకు
దేవభూదేవతీర్థసంసేవ లేల
అనిశ మాచార్యసేవ గల్గనిజనులకు
దేవభూదేవతీర్థసంసేవ లేల. 113

గీ. అనుచు శ్రీవైష్ణవకథారహస్యధర్మ
మార్యు లెన్నుటఁ జేసి యాచార్యబుద్ధి
మిమ్ము సేవింప వచ్చితి నెమ్మి వెరవుఁ
గఱపి పనిఁగొను మెద నఱమఱలు లేక. 114

క. తిరుకట్టసేవఁ జేసెదఁ
దిరుమాలిహా నలికి పూసి తీర్చెద (ముగ్గుల్
తిరుమజ్జనంబుఁ దీర్చెదఁ
దిరుపుట్టము లుతికి వేగఁ దెచ్చెద దినమున్. 115

క. అన విని యతఁ డవ్వనితఁ
గని యప్పాంచకులకు నలరి కాలిని రంగే
శునికైంకర్యము చేకొని
మన మిరవుగఁ జేయుఁడము సముంచితభక్తిన్. 116

గీ. అని తదీయదాస్యము స్వీకరించె నన
ద్గానరయ్య యచట నా సరోజ
లోచనయును మాలినిలోఁ జేవ చొచ్చిన
గతిఁ బ్రవేశ మందె ప్రతిదినంబు. 117

వ. ఇట్లు వచించుచు నతనికి నయ్యతివ యిట్లనియె. 118

క. ధరలో మాఱటరంగే
శ్వరుఁడవు దాసులకు నీవ సంగతముగ దే
వరకైంకర్యము మస్తక
గురుకైంకర్యంబు నీవఁ గొడపయె నాకున్. 119

అరుణోదయంబున కటు మున్న మేల్కాంచి
నది కేగి యాచమనంబుఁ దీర్చి
మార్జనం బాడి నామమునఁ జాదుకొని
యాత్తవస్త్రంబు నతనిదోవతియు నుతికి
తిరుమార్జనముఁ జేసి తిరుమాల్గఁ గస వూడ్చి
యాలికి ముగ్గులు వెట్టి యతఁడు మేలు
కని వచ్చునపుడు గద్దెని వందన మొనర్చి
యాచరణీయకృత్యంబు లడిగి
యతఁ డనుష్ఠాన మొనరించి యరుగుదెంచు
వేళ కారామవాటిఁ గ్రొవ్విరులు గోసి
సరులు దండలు గావించి సజ్జ నించి
యతనిముందఱ నుంచు నిట్లగునె యంచు. 120

గీ. మెలపుతోఁ జెట్లపాదులఁ గలువు దీయు
నెమ్మి దోహదధూపధూమమ్ము లిడును
సంద్రెప్రొద్దైనఁ గసవూడ్చు మందిరమునఁ
దిరువళకు వెట్టు నెరవు రాత్రిగలు దాఁచు 121

గీ. ధాన్యముష్టి గులం మెత్తి దాగ నిత్య
మేకతఁబునఁ దాన్వయంపాక మాచ
రించి సాపాటు సేయుదునంచు నతని
మొఱఁగి తనయింటికేగి ముమ్మఱు భుజించు. 122

గీ. చెఱఁగు మాసినపుడు మఱుఁగున మూనాళ్ళ
యొదిగి యుండి నాలవదివసమున
నొరులు పోయుతీర్థ మొగి నాడి పసవఁ దాఁ
దీర్థమాడుఁ బుణ్యతీర్థములను. 123

వ. అంత. 124

గీ. తోయజానన యన్నపానీయములకు
నాస పడ కిట్టు వెలలేనిదాసి యగుచు
నెపసి పను లెల్లఁ జేయుఁ గన్గొని కృపాప
రాయణుండైనవిప్రనారాయణుండు. 1 5

సీ. పఁబ్రసాపడి తోఁట కేతెంచునంతాకఁ
బని సేయుఁ దాఁ బ్రసాదపడను బోదు
నేఁ జేతఁ బని పట్టి తేఁ జూచి ముందుగాఁ
దా నందుకొను నొడల్ దాఁచుకోనదు
నే మేల్కొనకమున్న దా మేలుకొని
దేహశుద్ధియై తిరుమాళ్గశుద్ధి చేయు
నేనిద్రఁ బోవు దాఁకా నిద్రఁ బోవ దేపనిఁ
జెప్పునో యని పాయ కుండు

విరతిమై నింట వేవుర విడిచి వచ్చి
తోఁటపనిపాటు కొదిగి నాతోఁ బ్రయాస
పడుచు నున్నది పరదేశిపడుచు దీని
సాఁకి కున్న నుపేక్షాపచార మొదవు 126

వ. అని తలంచి యద్దేవదేవిం గనుంగొని. 127

చ. లలనరొ యొంము నిపుడు కులాముగకున్ జన వద్దు మాకు ని
చ్చలు పెరుమాళ్ళకోసం బ్రసాదముకట్టడి సాగి వచ్చు నా
తలియ ప్రసాద మీవు సతతంబుఁ బ్రసాపడు మన్న బ్రమొక్కియ
మ్మెలఁతుక స్వామిచిత్త మని మేకొనయెన్ ముదితాంతరంగయై.

వ. అంత నవ్విప్రనారాయణుండు. 129

గీ. తనకుఁ గోవెలపడి ప్రసాదము నిరంత
రంబుగా సాఁగి వచ్చు శ్రీరంగవిభుని
పళ్లెరంబు ప్రసాదంబు ప్రతిదినంబు
ప్రొద్దుప్రొద్దున రేవుమాపులును వచ్చి. 130

క. కూరలు నన్నముఁ దిరుప
ణ్యారముఁ బచ్చళ్ళుఁ దిరుకణామధుమధురా
హారములు పవ్వఘాటికి
సారుచి ముప్పూటలును బ్రసాపడుఁ బెట్టున్. 131

గీ తాను మాధుకరముమానక యెప్పటి
యట్ల వైష్ణవాలయముల కరిగి
రంగవసతిఁ దిరువరంగంబె గోవెల
యనుచు భిక్ష మెత్తుకొని భుజించు. 132

ఉ: ముద్దియు యున్ సదా యతినిప్రేమాలఁ బిటిందికదణ్ గెలంకులన్
బ్రొద్దొక చాయవర్తిలుచుఁ బూవిలుకానిప్రయోగభూతమై
యొద్దన యుం బ్రవేశమున కించుక యేనియు నందు లేమిఁ బె
ల్లొద్దిక రంధ్ర మారయుచు నుండెఁ దదేకపరాయణస్థితిన్ 133

సీ. మూఁపుపైఁ గురులు క్రొమ్ముడి సేయు నొకవేళ
నొకవేళ, జెంపకొప్పారగ దిద్దు
వెలి నాభి దోఁప నీవి వదల్చు నొకవేళ
నొకవేళఁ గంచుకంబూడ్చి తొడుగుఁ
దొక తొక నాథు ముద్దులమాట నొకవేళ
నొకవేళఁ బ్రౌఢోక్తులొనర నెరపు
వలిపెంబుఁ గట్టుఁ బావడ లేక యొకవేళ
నొకవేళ: బయ్యెద నోర చేయుఁ
గదిసి వీనుల సొక్కుఁజొక్కముగఁ బల్కు
నొయ్య నొయ్యన సంగీత మొక్కవే
సహజ యస్ఖలితబ్రహ్మచారి యైన
వైష్ణవోత్తముబ్రమోల లావణ్యలీల. 134

వ. ఇవ్విధంబున. 135

క. వ మానసను క్షేత్రముఁ (1)
గుటిలాలక చేష్టితము ... గొని యి (1) సుద్దవి గొని
ట్టి పాదుచేసి మోహ
వడబీజము మొలకు నాటి వర్ధిలఁ జేసెన్. 136

క. ఐహిక సౌఖ్యంబుల ని
రోహము డగువారిని కర్తలనిసద్గాస్య
స్నేహం బతిపరిచయమున
మోహంబై బుద్ధిచలనముం జేయుటయున్ 137

సీ. ఆకాంత దెప్ప వేయక చూచు నపిశంబుఁ
దలఁపుచేత నె తృప్తిఁ గొలుపు మదికి
వనజాక్షి కొంగు సోఁకిన మేను గరుదాల్చు
మొగము విప్పగఁ జేయు మగువ నగిన
నర్థి నొయ్యనఁ గోర్కి నడుగ నుద్యోగించు
నడుగఁ జాలమి నేటి కనుచు మానుఁ

జాలిపల్కు మెచ్చి కోయిలపల్కు దూషించి
నధరంబుమధువున కాసఁ జెందు
శిరసుపైఁ బేనుఁ బొడగన్నఁ జేరఁ బోయి
హింస సేయకు మని చేతి కిచ్చుఁ దిగిచి
తన్మయత నొంది కలికి చేఁతలనె హరిప
రాయణుం డైన విప్రనారాయణుండు. 138

శా. ఆవిప్రోత్తము వజ్రపంజరనిభం బై నిశ్చలం బైనస
ద్భావం బంగనసాహచర్యగుణసంపర్కంబునన్ లోహ మై
గ్రావం బై దృఢదారు వై తరుణన్యక్కుం బై ఫలప్రాయ మై
పూ వై తన్మకరంద మై కరఁగెఁ బో నీళ్ళకుం బల్చ నై. 139

గీ. గారఁ ద్రావినమీనుసంగతి మనోజ
వేదన నతండు పొరలఁ దన్వియు నెఱింగి
తనవలకుఁ జేరఁ బోఁ బోఁడిదాన రనుచు
డెందమునఁ జాల సంతస మందె నంత. 140

వర్షర్తువర్ణనము

గీ. రంగవిభునకు విప్రనారాయణుండు
చేయుతోమాలికలకుఁ జాంపేయకములు
వేసవి యొసంగె నని మొగిల్వారు లోనంగ
మతిఁ దలంచెను దరువాతిఋతువు వసంగ. 141

సీ. చాతకప్రజపిపాసాప్రతోద్యాసనా
కార్యనిర్వాహకాచార్యపరుఁడు
భూపురంధ్రీగ్రీష్మతాపజ్వరప్రణాశన
రసౌషధచికిత్సాపరుఁడు
మహనీయభూమిభృద్గుహావిహారిమయూర
సందోహనటనశిక్షాగురుండు
శతపత్రమిత్రాపహృతజగజ్జీవన
ప్రత్యర్పణక్రియాప్రథితదాత

మొనసి నీరంధ్రబంధురామోఘమేఘ
జాతసంజాతవృష్టిసంఘాతవాఃప్ర
భూతభూతలశీతలవాతధూత
నాస్తహర్షాగమంబు వర్షాగమంబు 142

గీ. ఆన మాయప్పలీక పోతేని యనుచు
ధరణిపంపున దొలుకారుతరువు కాఁడు
నింగి గుడి వ్రాసి యొఁగిసభఁగి నపుడు
చంద్రకరుఁడుండెఁ బరివేషమండలమున. 143

వ. అంత 144

శా. పాథఃఖ్యాభిలదిక్తటీకృంబుశటప్రద్యోతవిద్యోతితా
వ్యగ్రోగ్రాశనిపాతజాతఘనగర్జాడంబరవ్యాప్తి న
త్యర్థంబున్ ధరణీజనంబు చకితంబై యర్జునః ఫల్గునః
పార్థః కృష్ణ యనన్ ధరిత్రిఁ దొరఁగెన్ బ్రత్యగ్రవార్బిందువుల్.

క. కటపెట తొటతొటరాలెడు
పొటపొటచినుకుల ధరిత్రిపొడ నట్టువడన్.
సొటసొట నాఁకట సోలుచుఁ
దటతట పడుచాతకములదైన్యము వాసెన్. 146

శా. అంభోదప్రకరంబులత్తతిని యుద్యద్దీర్ఘఘోరాతసం
రంభాఘాతవిభగ్నదిఙ్మగకఠోరగ్రావఖండావళీ
దంభాంభశ్చరవాహినీకలుషపాథశ్శుంభదంభోళులై
కుంభద్రోణములుగాఁగ వాన గురిసెన్ ఘోరాంబుధారాకృతిన్.

క. తోరము లగున వ్వర్షా
వారములం దొక్కనాఁ డవారితధారా
సారంబు పయోధరముల్
ఘోరంబుగఁ గురిసె ముసురుకొని నిశిదాకన్. 148

క. ఆనిశివేళఁ దనచవిక
లోనిచిలుకయరుఁగుపై విలోలత వటుఁడుర్
వానపయిఁ జిలుక వాకిటి
తీనియపైఁ జేరి దేవదేవునిఁ నుడివెన్. 149

శా. యాదోరాశివిశేషణోదితదృగంతారుణ్యావ
ద్వైదేహీంవరణప్రదాగుణఘనుర్వాదిత్రవాదిత్రయీ
శైదంపర్యవిధానదాననగరిమాసర్వజ్ఞపాదానతా
ర్త్యాదిత్యక్షగతానుకేశ్వరనివాసారతుసారతుమా ! 150

క. అలఘూకృతగుహాధర్త్య
త్కలితాంగహృద్గకమలతరణివిధానా
ఫలముఖకలితసుముక్తా
ఫలదంబునిదానకీసభర్తృసేనా ! 151

మాలినీవృత్తము. అనుజభృతశరాసా * యాశ్రితాపన్నిరాసా
మనజకనకవాసా * మంజుసాకేతవాసా
అనుసృతనిజదాసా * యగ్ర్యకార్యానువాసా
అనుపమదరహాసా * యాతుభిశ్చంద్రహాసా. 152

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర
శ్రీరామచంద్రకరుణాతరంగితవైభవ సారంగునృసింహ
మంత్రిపుంగవతనూభవ పరిచితభగవద్భాగవతకైంకర్య
విధాన తమ్మయాభిధాన ప్రణీతంబైన
వైజయంతీవిలాసం బనుమహాప్ర
బంధంబునందుఁ ద్వితీయా
శ్వాసము.

# వైజయంతీవిలాసము

అను

# విప్రనారాయణచరితము.

## తృతీయాశ్వాసము.

---

క. శ్రీజానకీవిలాస
త్రైజకసల్లాప వసుమతీద్యోపేటీ
రాజితతేపా యాశ్రిత
రాజశతయశఃకలాప రఘుకులదీపా. 1

వ. అవధరింపు మట్లు నిరర్గళధారావర్షంబు గురియుచుండఁ గనియవ్వై
దేవదేవి యుండుటయెఱింగి యప్పుడవ్విప్రనారాయణుండు. 2

ఉ. వారిజపత్రనేత్రి నిటు వానవెపంబున నింటిలోనికిం
జేరఁగఁ బిల్చి నాతలఁపుఁ జెప్పినఁ జేకొన కుండిన న్బలా
త్కారము దోఁప మాచుఁ బలుకం బరభామిని గాదు చెంతకుం
జేరినమీఁదఁ గుక్కుటము సేయునుపాయముఁ జేయుటొప్పగున్. 3

క. అని తా నయ్యువతిం గని
వనితా చలి నుండ నేల వాకిటికడ నె
చ్చనితావున కిటు రమ్మనఁ
జనితా నాలోనిగడపచక్కినె యున్నన్. 4

క. అయ్యెడ మిక్కిలి శైత్యం
బియ్యెడ కే తెమ్ము వేగ యింతి నివాతం
బయ్యున్నది యిచ్చోచ్చనఁ
దొయ్యలి యాబ్రహ్మచారితో నిట్లనియెన్. 5

ఉ. ఆరయఁ బెక్కువాసరము లాయెను నేనిట వచ్చి యెన్నఁడుం
జేరఁగ రమ్ము నీవని స్పృశించుట లేదిది యేమి నాపయిం
గూరిమి నేఁడు మీసరసకుం జనుదెమ్మని యానతిచ్చు టే
సూరిపరేణ్య నన్నొరసి చూచుటకో మఱి సిక్కమో యనన్. 6

✻ విప్రనారాయణుఁడు దేవదేవితోఁ దనమనోరథము తెలుపుట. ✻

ఆ. నిన్ను నొరసి చూడ నున్నదే పదియాగు
నన్నె పసిఁడి కొదవ లెన్నఁ గలవె
మాయభీష్ట మైనమాట చల్లకు వచ్చి
ముంతఁ దాఁచ నేల యింతి వినుము. 7

క. సరసిజముఖి పంచాయుధ
గురుకైంకర్యంబు మనసు గుఱునై చెప్పన్
సరి నింకొక పంచాయుధ
గురుకైంకర్యమున నీవు గుఱు వగు మనుచున్. 8

ఉ. ఆసరసీరుహాక్షి యతఁ డమ్మెయి నాడిన మన్మథార్తవా
చాసరణిం గను ల్నిజవశంవదుఁ డౌట యెఱింగి చిక్కె రా
దాసరిబోడ యిప్పుడు తలయెత్తి మెలంగఁ గల్గుటల్
నా సిరివారిలో నని మనంబు ఘనం బగు వేడ్క నుబ్బఁగన్.

చ. ఎనసి మనంబునందు సతికిం బతికి న్వల పంకురించినన్
గొనకొని ధాత్రి నేనుఁగులకొమ్ములు వచ్చినయట్లు లింక ని
ప్పనికిఁ బ్రసూనసాయకుఁడె పైతరు వే మన నీక వీనిఁ జెం
దినవలరాచ వెఱ్ఱి తఁటిపులచేఁ దల కెక్కఁ జేసెదన్. 10

వ. అని యూహించి యతని కిట్లనియె. 11

గీ. అనఘ మీతిరువడిదాలే నాశ్రయించి
నపుడె మద్దేహజీవధనాదికములు
తావకాధీనములు గావె దాని కేమి
యిన నవధరింపు మీదాసివిన్నపంబు. 12

శా. క్షేత్రజ్ఞప్రకృతిస్వరూపవిదు లక్షీణఘ్రాణజిహ్వాత్వను
శ్రోత్రశ్రోత్రనిమ్నాత్మసుఖవ్యపేతు లురువిష్ణుధ్యానపారాయణుల్
మిత్రామిత్రసము ల్భవాదృశులు స్వామిప్రాకృతు ల్పోలె ని
మ్మాత్రద్వారము వేరె ఘోరనరకంబుం జేరఁ గాంక్షింతురే. 13

క. పరకాంతా దోష మున్నపైఁ
బరికించిన శూద్రజాతిఁ బడుపుసతి వై
వరదాసి నీవు మౌంజీ
ధరుఁడవు వైష్ణవుఁడ వంటఁ దగునె మహాత్మా. 14

ఉ. విప్రకులావతంస పృథివీస్థలి నిట్టిపవిత్రురాల వి
ష్ణుప్రతిమాను నేక్రియ నిమన్ స్పృశియింపఁగ నేర్తు నాపుడున్
విప్రులఁ బొంది గేని యుపవిత్రులు పూజ్యులటన్న భారతీ
యుప్రథితోక్తి గాదె వనితా పరిహారము నీదుశంకకున్. 15

శా. దాసీసంగతుఁ డైన వ్యాసు గురుకాంతాగామి శీతాంశు వే
శ్యాసౌఖ్యాన్వితుఁ డైన కౌశికుని శూద్రాపత్యక న్యారతి
వ్యాసక్తుండగు నప్పరాశరుని నేవా రైన నెవ్వట్టిరే
నీసంగంబున వారి కైనగతి తప్పౌనా సుఁ గానిమ్మికన్. 16

వ. అనినఁ గన్యక నమ్మునివ యిట్లనియె 17

ఆ. నిడుదపట్టెతిరుమణియు వైష్ణవము కాని
మీర లాడుమాటతీరు చూడ
ననఘ నొసలు బత్తుఁడును నోరుతోఁడేలు
టన్నరీతి తోఁచు చున్న దిపుడు. 18

చ. పడుపునకే సృజించె మును పణ్యవధూటుల బ్రహ్మ యట్టివం
గడమునఁ బుట్టి యున్నగడ గాదని రోసితి నేను నీవయో
వడుగవు బ్రహ్మనిష్ఠుఁడవు వైష్ణవధర్మవిదుండ వాపనల్
నుడుగఁ జాఁకున్న పుట్టె కిటు నో రెటులాడెఁ దలంపుమా మదిన్. 19

గీ. తోఁన యారూఢపాతిత్యదోష మిందు
సంభవించు భవద్బ్రహ్మచర్యమునకు
వైష్ణవోత్తమ నా కిందువలనఁ జిక్కు
మొదలిపాటుకు వచ్చినఁ గొదవ లేదు. 20

గీ. అనఘచారిత్ర శ్రీవైష్ణవాపచార
మెట్లు సేయుదు మి స్మంటి యే నటన్న
భావభవపుష్పభల్లధారావిభిన్న
హృదయుఁడై తొయ్యలికి నలఁ డిట్టు లనియె. 21

క. అపచారము గాదిది మా
కుపచారమె గాని యోతలోదరి సమ్య
క్కృపచేఁ గైకొని శంబర
రిపుచేఁ జాకుండ నుద్ధరింపుము నన్నున్. 22

క. ఓసతి భగవత్సేవకు
వాసి గణింపంగ భాగవతసేవయ త
ద్దాసుల కైంకర్యముఁ గృప
జేసిన రంగేశ్వరునకుఁ జేయుట సుమ్మీ. 23

వ. అనిన నమ్మాటకు మందస్మితసుందరవదనారవిందయై యిందువదన
దేవరచిత్తంబు కర్తవ్యం బెద్ది యనిన. 24

## విప్రనారాయణుఁడు దేవదేవిం గూడుట

క. తిరువళకు మలపు మనవుడుఁ
దిరువళకు మలంచినపుడె దేవరదాసిన్
దిరువడిహాళికైంకర్యముఁ
బరువడిఁ గావించు టెట్లు భాసము గాదే. 25

క. దీపము మన్మథరాగో
ద్దీపము లక్ష్మీకరము మదికి భయహర మహా

దీపము లేనిరతు ల్సుఖ
లోపము లవి చీకటింటిలో నెకిరింతల్. 26

వ. మఱియును. 27

క. ఆడెడుకొమ్మ పదంబులఁ
బాడెడుకలకంఠిమోము భావజు కేళిం
గూడెడునసనయలచోటులఁ
జూడక రహిం బుట్టు దంద్రము సుగుణులమదికిన్. 28

వ. అనిన నత్రం డిట్లనియె. 29

క. ఏపములకు దీపము దగు
నీపనులకుఁ దగ దటన్న నింతి యొఱు లనెకా
దీపంబు మలఁప వలదా
దీపము మనసందు చీఁకటెర సారింతున్. 30

క. నాపుడు నది లెస్స యదే
కాపింపు మన స్నిజాంశుకమ్ము విడిచి రా
జీవసత్రుని దిగ్గన న
గ్రవియుకుం దిసుకు నడుమఁ జెర వైచుటయున్. 31

క. ఎలిపంపులఁజిర తొరలు
పలిదిపచ్చాయ హారిపై నవ్వోళిక
బలపల నైరాఁ గురఁడును
వెలుపలఁ బ్రసరించె లేఁత వెన్నెల పోలెన్. 32

క. ఈజవ తెర వైచు నెపమున
నెఱఁ గట్టిన చలునఁ విడిచి నిలిచినఁ గడు న
త్తఱి మెఱసె నొరకుఁ బాసిన
కఱకంఠునరాతిచేతిఖడ్గముఁ బోలెన్. 33

వ. ఆసమయంబున. 34

ఉ. చూచినయంతలోఁ దనకుఁ జొప్పడు దాఁక నదృశ్యధన్వుఁడై
లాచినమన్మథుండు కరలాఘవ మొప్ప నిశాతపుష్పనా
రాచపరంపరల్ పఱపి వ్రయ్యలు చేసెఁ దదీయశీలముం
గాచినధైర్యవజ్రమయకంకటముం బటుశౌర్యధుర్యతన్. 36

వ. ఇట్లు విగతధైర్యుండై యవ్విప్రపుత్త్రుం డయ్యింతి కిట్లనియె. 37

గీ. కొమ్మ నీమోవియమృతంబుఁ గ్రోలఁ గన్నఁ
బ్రాణములు నిల్వ వతనుతాపమున మేన
దయ నొసఁగు గాత్రిష్ఠ్యనో సహాంతవ్య యనిన
వాక్య మూహింపు నావుడు వనిత పలికె. 38

గీ. విటజనోచ్ఛిష్ట మైనట్టివేశ్యమోవి
వేదపారాయణాతిపవిత్ర మైన
వైష్ణవాస్యంబు నెట్లంట వచ్చు ననిన
వలపుఁ గోలకాఁడఁ బలికె నవ్వైష్ణవుండు 39

క. ఆవులవెన్నయు ధరణీ
దేవులపాదములు యతులదృక్కులు కవివా
చావృత్తి వహ్ని వాజి
స్త్రీవదనంబులు కడుఁ శుచిత్వపకంబుల్. 40

వ. అదియునుం గాక. 41

క. మృగయావిహారవేళల
మృగదంశకవక్త్రములును మీనాంకాజిఁ
మగువలలపనంబులు శుచు
లగు నుచ్ఛిష్టత్వ మంట దప్పనిశక్తిన్. 42
అని ధర్మశాస్త్రసూక్తులు
మనుముఖ్యస్మృతులు తెలుపు మానిని యిఁక నీ
వనుమానము మాని వెసఁ

క. నను మన్మథకేళి నేల్కొ నావుడు వేడ 43

క. నారీమణి యవ్విటునివ
నారథమును గూడి నిజమనోరథ మొనరం
దారసిలి కౌఁగిలించెను
మారశిలీముఖభయంబు మదిఁ బో నతనిన్. 44

వ. అంత. 45

సీ. అత్తహస్తమునఁ బంచాయుధచిహ్నము
ల్బాహుమూలంబులఁ బాదుకొల్పి
దల మైనచెమటబొట్టులమితోఁ జెన్నొంద
నలికభాగంబునఁ గలుగఁ జేసి
చిమిలిరేఖలకు దీర్ఘము లిచ్చి నైచ్య
భావంబుగా దాస్యనామంబుఁ జేసి
మానిదుర్లభ మైనమన్మథమంత్రరవంబు
శ్రవణసంగతి రహస్యముగఁ బలికి
నెమ్మి రతిదేవపూజాక్రమమ్ము దెలిపి
యఖిలసంస్కారములు నిటు లాచరించి
మత్తధాత్రీపుత్రుఁడైన యమ్మాణవకుని
మృగవిలోచన నిజశిష్యునిగ వరించె. 46

క. వటుఁడైన వైష్ణవుని నిటు
విటుఁ జేసెఁగ దేవదేవి వెడమాయలచే
నటు శయ్యఁ జేరఁ గలిగిన
నెటు సెయ్యఁగ లేరు వేశ్య లిల మగవారిన్. 47

క. కాయజుఁడు చేయుమాయల
కాయజుఁడు హరుండు నంబుజాక్షుఁడు లోనై
తోయజనయనలఁ బొందరు
హేయజనుల్ నరు లనఁగ నెంత ధరిత్రిన్. 48

గీ. మున్ను కందర్ప విశిఖ విభిన్న హృదయుఁ
డగుచు దిన మొక్కకల్పమై యార్తిఁ బొరలు
విప్రనారాయణునకు నవ్వేలఁ బసురత
లీల నారాత్రి నిమిషంబుఁ బోలి గడచె. 49

వ. ఇవ్విధంబునఁ గతిపయదినంబులు గడచినయనంతరంబున నామా
నినీమణియందుఁ బ్రేమాతిశయంబున నవ్విప్రనారాయణుండు. 50

సీ. దినముఁ జన్నీళ్ళ మజ్జన మాడఁ జలి దాఁకు
నీ కంచు వేన్నీళ్ళ నిమ్ముఁ గాఁచు
బుధవార శనివారములు బీకు వ్రాకుఁడ
శిర సంటు వెచ్చఁగాఁ జేసి నూనెఁ
జమురు పట్టించి యంగములు మర్దన చేయు
మేదించు మేనిపై మినుపపిండి
తల నిమ్మపండ్లు జొబ్బిలఁ బిండి సీకాయఁ
బులిమి తైలపుఁ జిడ్డు వోవ దువ్వ
జలక మాడించు మడుఁగువల్వలు ధరింపఁ
జేయు శిర సార్చుఁ గ్రొమ్ముడి సేయు విరుల
సరులపైఁ జుట్టి తిరుమణి చాదుకొనిన
దాఁక నిలుచుండు నెదుట నద్దంబు వూని. 51

వ. ఇట్లు నిజసేవాపరాయణుం డైన యవ్విప్రనారాయణు మోహాతి
రేకంబుఁ గనుంగొని జనితామోదంబున నవ్వనితావతంసంబు 52

ఉ. వైపరి తొంటినైష్ఠిక ప్రవర్తన లన్నియుఁ గట్టిపెట్టి తా
నాపరిచర్యఁ జేసెడు దినంబును దాసరి దాసరీతి నే
నీపరిపాటిఁ దార్చ నగు నింటికి వీనిఁ దటాల్న మత్ప్రతి
జ్ఞాపరిపూర్తియయ్యెనిఁక జాడ్యము సేయఁబనేమి యిచ్చటన్. 53

వ. అని తలంచి యవ్విప్రనారాయణుం గనుంగొని యవ్వరారోహ
యిట్లనియె. 54

క. సామి యలకించినుం డిట
నే మీతిరువడిహ లాశ్రయించుట విని పు
త్త్రీమోహంబున ముప్పది
యామడ మాయమ్మ వచ్చినదిన్నుఁ జూడఁగన్. 55

గీ. వచ్చి యిపుడు మాయప్పవద్ద నున్న
దంచు నీప్రొద్దు వింటి నేఁ డటకుఁ బోయి
యెల్లి వచ్చెద నిక్కడఁ బిల్లవాఁడఁ
బోయివత్తునె యనుడు సభ్యానుడనకు. 56

గీ. జల్లనియె గుండె ధాతువు ల్పల్లటిల్లె
మొగమువస చెడె దేహంబుబిగువు నడలె
స్వాంతము గలంగెఁ జేకాళ్ళశైత్యమొదవె
నోడలుచెమరించె మఱుమాట వెడలదయ్యె. 57

వ. ఇట్లు గుండె జల్లని వివర్ణపదనుం డై మూర్ఛిల్లిన యట్లుండి కొం
డొకసేపునకుఁ దెలివొంది తెప్పిరి దప్పికిఁ బానీయంబు లాని సేదఁ
దేఱి పైదలిం గనుంగొని దీనాలాపంబుల నిట్లనియె 58

గీ. నీవు నీవారియింటికి నేఁడు పోయి
రేవు వచ్చెద నంటివి రేయి నాల్గు
జాలు నినుఁ బాసి యెట్లుందు నోలతాంగి
యేను వచ్చెద వెంట నే యింటికనిన. 59

క. ఏ వెఱతు మిమ్ము రమ్మన
దేవర వేంచేసి రేని తిరువడిహాకు నే
సేవింపఁగఁ బనివినియెద
భావింపఁగ నింతకంటె భాగ్యము గలదే. 60

విప్రనారాయణుఁడు దేవదేవి యింటికిం జనుట.

క. వేంచేయుఁ డనిన దెలివి జ
నించెన్ మోహమునకు మనసు నిర్మల మయ్యెం

జాంచల్య మొసఁగ నొయ్యారఁ
బంచవాణిములు డిందుపాటుగా బొందెఁ 61

వ. అంత. 62

ఆ. ఇనుపకలప నొక్కయిక్క సిద్ధపించి
కంపకిరిందఁ గొయ్యాలపమూటి
చేఁదబొక్కఁ బావను జేర్చి భాండంబుల
లోఁతుపెళ్ళ మఱుఁగులోన ముంచి. 63

చ. వటుఁడు దప్పు డాత్మమందిరకవాటము వాటముగా ఘటించి వె
ల్పటఁ నొకత్రాటఁ గట్టి పదిలంబుగఁ దాళము పెట్టి తోఁటవా
కిట బలుగాడికి గ్గజై బిగించి నెలిం బలుకంప నాటి మి
క్కుటముగఁ జక సద్దిరపమూట ధరించి సరించి నెంబడిఁ. 64

సీ. శ్రీవైష్ణవులు నిరీక్షించిరా తిరుమణిఁ
దుడిపింతు రన్నట్టిజడుపు మాని
స్మార్తులు చూచిరా సభఁ బాహాసంబుఁ
జేయుదు రన్నట్టిసిగ్గు విడిచి
బాంధవు లిప్పుడా దరపాల్పడయుఁ దలి
ఋల్లు చేరి నీ రన్నవిచార ముడిగి
ప్రభువు లెఱింగిరా యభివాదనమున
సన్మానింప రనునభిమాన ముడలి
వైష్ణవముఁ బట్టితిరుమణివశముఁ జేసి
బ్రహ్మచర్యంబు జందెముపాలు చేసి
విటజనోచ్ఛిష్టమైన యక్కటిలవేశ్య
యంటున నతండు బ్రాహ్మణ్య మంటు పఱచె. 65

క. తోయజభవకులుఁ డాగతిఁ
గాయజబారిఁ బడి కాముకస్యకతో ల

జ్ఞాయనుమాట నిజంబుగఁ
బోయెం దోడుకొని వేశ్య పోయినదారిన్. 66

వ. ఇవ్విధంబున నవ్విప్రనారాయణుండు కురంగనయన సిఱుందన
శ్రీరంగపురంబునకుం జని యుండు. 67

## వేశవాటికావర్ణనము.

సీ. వారటస్వజఘనుర్జ్ఞారటద్భృంగ
జంఝూటఝుంఝుంకి క్రియాసంకులంబు
లంజకావిటమనోరంజ కస్ఫుటవచ
శ్శుంభళీసంభ్రమోజ్జృంభణంబు
క్రుద్ధవేశ్యాంబికారుద్ధనైజప్రియా
యల్లకావలు తత్పల్లవంబు
గోత్రశాలాదివారాత్రమూర్తి భవత్స్వాపిస
వేష్వాసధర్మాసనంబు
హారిలావణ్యగణ్యాపణ్యాంగనాక
దంబశృంగారచేష్టావిటంబవివిధ
ఖేలనాసాంద్రమద నేంద్రజాలకపట
నాటకంముఁ గాంచెఁ బురివేశవాటికంబు 68

సీ. కచ్చించి సొగటాలు గణికలతోఁ
గుక్కుటాండము ల్పణముగా నాడువారు
ద్రవిణంబుల్ పైపన్నిదము లొడ్డి మాత్సర్య
గతిఁ గోడిపందెముల్ గట్టువారు
వైచిత్రిగాఁ గోలఁ గాచి పన్నిద మాడి
చెఱకుమోవులు లీల నఱుకువారు
గుఱి చూపి యట కేళి పఱతెంచునందాఁక
నోసఁగినభత్యము ల్మెసఁగువారు

నాఢ్యులై గోత్రశాలల నధివసించి
విపులవేశ్యాజనముల చక్కటులఁ దీర్చి
వారలను గని శంబరవైరిసంత
పేట యన నొప్పునవ్వేశవాటమునను. 69

సీ. లంబస్తనములు మూలస్థానముల నంటఁ
గసితెంపుఱవికలఁ గట్టి తోఁచి
పుత్రికానిర్మాల్యపుష్పదామంబులఁ
దొఱ్ఱకొప్పులలోన దోపి తురిమి
పుక్కిళ్లపీసంపుఁదొక్కు మెండుగఁ జేసి
కంఠగర్తంబులఁ గావుఁ గట్టి
బోరున మోములబ్బుపొంగఁ బచ్చిపసపు
మేదించి నూనె చేమురుఁగు పట్టి
పనకములు దేఁచి తమదిక్కు చూడరోయి
నయనుతోనుందు రవ్వేశవాటియందు
సూనశరభుక్తనిర్ముక్తశిష్టపాత్ర
భాజనములైనవృద్ధవేశ్యాజనములు. 70

సీ. కట్టువర్గము లమ్మగారిపుట్టంబులు
తిలకంబు ప్రాఁతచాఁదిరపుఁ బిండి
కంఠభూషణము లక్కలిదేవిపాదాలు
భోగవిత్తము హారిజోగుకొలుచు
లారాధ్యదైవతం బంబి కామ్యాయశక్తి
యుత్కర్షమద్యంబు నిత్యసేవ
శ్రవణీయసుఖగోష్ఠి బవినీలసంగీత
మెల్లాఁ సివసత్తు లిష్టసఖులు
నగుచుఁ దముఁ జూచి విటజనుల్ నగుచునుండ
నందనలపంచచాయకమందిరములఁ

గాచుజాగిలములు ఫ్రాలెఁ గాచి యుందురి
వేశ్యమాతలు తద్వారవేదికలను. 71

సీ. చిట్టికుంకుముబొట్టుఁ బెట్ట నెన్నుదుటికిఁ
గెంపారుపూఁతచెంద్రదంపబొట్టు
జమిలిముత్తెపుఁ గంఠసరి దాల్చు మెడకును
దట్టంపుఁదోఁపపాదాల పేర్లు
వలిపంపుసన్న చల్వలు గట్టు మేనికి
మాతపుట్టపువెట్టి మైలబట్ట
కపురపీడెము వెళ్లి గానియానోరికిఁ
గొఱమాలినట్టి యాగొంటువక్క
కిటకటా పువ్వు లమ్ముచుఁ గడిన కట్టె
లమ్మఁ జేసెను మిమ్ము దైవ మ్మటంచు
వృద్ధవేశ్యల వగపింతు రుద్ధతప్ర
వర్తు లగుధూర్త విటులు దుర్వారనటులు. 72

వ. ఇట్లనేక ప్రకారంబు లయిన వేశ్యావిట ప్రకారంబులఁ గనుంగొను
చు నవ్విప్రనారాయణుండు దేవదేవీపురస్సరంబుగాఁ దదీయగృ
హంబుఁ బ్రవేశించి యుండు. 73

సీ. సకినెలపట్టుమంచముఁ బట్టుతలగడ
బటువుబిళ్ళలు సూర్యపుటపుఁబఱపుఁ
జేదివ్వెప్రతిమ చౌశీతిబంధముల
మేల్కట్టు గొజ్జఁగినీటిగాజుకొప్పె
వట్టివేళ్ళనురఁటి జవ్వాది పకెనతట్టు
పునుఁగుఁ బింగాణికప్పురపుఁ గ్రోవి
గొడుగుఁ బావలు గందపొడిపెట్టె నసనాన
గడియార మంచముకాలిపీఁట

వెండినాళంబుఁ బటికంపుగిండి చెంబు
జాలవల్లిక పైఁడి బాగాలబరిణె
పంజరసుకంబు మణితశబ్దముఁ బఠించు
పావురపుజోడుఁ గలరతాగారమునను. 74

గీ. దేవదేవీసమేతుఁడై భావభవవి
హారగతి నుండె నన్యవిచార ముడిగి
ప్రీతిని నీడేర్చుకొని యుదంచితమనఃప్ర
మోదపరిపూర్తి నుండె నప్పైఁదలియును. 75

క. అటు దేవదేవి యువ్విటు
విటుఁ జేసె నటన్నవార్త వినినప్పుడె కా
ర్పటికగతి దానురాలై
తటుకున నయ్యప్ప లగజెతనము బాసెన్. 76

క. కుందంబుల నలుగనియర
విందంబుల నరసి రంగవిభుపూజకు నే
నందంబులు సేయుదు నను
చాదంబున నేగుదెంచె శరదృతు వంతన్. 77

### శరదృతువర్ణనము

సీ. కార్తిక చంద్రవిస్ఫూర్తి వక్త్రముతోడఁ
చంద్రికా మందహాసంబుతోడ
హరిదంతరాచ్ఛ విస్ఫురణాంబరముతోడ
విమల కల్హారనేత్రములతోడఁ
దారావళీస్వచ్ఛ హారావళులతోడ
నతులరాజమరాళ గతులతోడ
నభ్రవిభ్రమకళాదభ్రమధ్యముతోడ
నమలకోమల పదాబ్జములతోడ

వితతసత్కాశచామర ప్రతతితోడ
సకల కవిరాజ సంస్తుత్య వికలుషైక
జీవనస్థితి నెరసె నానావనీత
లములఁ శారదసమయ విలాసలక్ష్మి. 78

వ. ఆసమయంబున. 79

సీ. ప్రమదనై యొకచోటఁ బాటీర
కర్పూరకస్తూరికా దులకప్పుతావి
దండిగా నొకచోటఁ బిండివంటలవెంటఁ
ప్రభవించు తైలాజ్య పరిమళములు
రహి నొకచోటఁ గూకలతాళి పోఁతలతో
రంపుసంభార సౌరభములు
రమణ నొక్కొకచో సుగంధ్రాజి కుసుమముల్
గమకించు కూంసఁపు గములకుముకు
ప్రమ్మగొని యొక్కచో నంబికాసమర్చ
నాసముద్భూతమై రేయువాసనలును
లంకెఁ దోదోఁపు లాడంగ లక్ష్మీదేవి
పండు గేతెంచెఁ గన్నుల పండువగుచు. 80

వ. ఆదినంబునందు. 81

ఉ. అచ్చినవంక నైనఁ దమ రావల నప్పుల దూసి యైననున్
ప్రుచ్చిలి యైన జీవధనము ద్రెగ నమ్మడు నెట్టి యైన నుం
బెచ్చుగ నంతరించి తమ పేనటికంబుఁ దలంప కర్థము
దెచ్చి యనుంగువేశ్యలకుఁ దీర్తురు పండుగదండుగ ల్విటుల్. 82

క. మింతజనదత్తమేషీ
కంఠసముద్భూతరవము కడు నెమ్మైన ను
త్కంఠ నరిపె వేశ్యాం
కంటుల కత్తెటి గృహాంతకంఠములందున్. 83

వ. ఆసమయంబున 84

సీ. గణికాభుజంగ సంఘటన యాతాయాత
జామాతృభయదవా చాప్రభూత
వివిధ మాయోపాయ విరచనప్రఖ్యాత
కర్కశోక్తిఫల సత్కృతకనచేత
నందనీపల్లవానంద దత్తవిఘాత
జనపాతశూన్యాంగ జప్రపాత
యజ్ఞాతగోత్రి నామాకార నిజతాత
దక శ్లాఘకత సమాయుష్మ మేత
చైత్రిహృజ్జన్య సన్యస్త శస్త్రజాత
కలుషనీతూతి రసకృతి జ్వలదలాప
పరుషవాచాస్ఫుటీ సమభ్యాస్యమాన
దీర్ఘదీర్ఘాత యద్దేవ దేవిమాత 85

గీ. విత్తమీలేనివిటకోటి వెడల మీటి
విరహపరితాపమును జేచి వెతల నేచి
మదనధాటి యనంఘుఁ జేకొదవి వెలయు
విపులమై చేయుమంతిక యూవ్యధకణిక. 86

గీ. ఊరివేశ్యల కొల్లను వారివార
విటుల పండుగితగవు లంపుటలు చూచి
విప్రనారాయణుని విటవృత్తిఁ దనుకు
నీవే లేకున్కఁ గని దేవదేవి కనియె. 87

క. తమ్ములవల పంట కుండఁగఁ
గ్రమ్మివిటులఁ గల్గయు నేర్పుఁ గఱపెడు మనకున్
గొమ్మరో తామరపాకును
గుమ్మడిపువ్వులును బరమగుపువ్వులు సుమ్మీ. 88

వ. అని విప్రనారాయణుగురించి 89

క. చక్కఁదన మెంత గలిగిన
రొక్కమునకుఁ గాని పల్వగు మఱందు జనుల్
రొక్కములు బోలె లాతని
చక్కఁదనం బేమి చూచి సకియ వలచితో. 90

క. నవమదను డైన మెచ్చవు
తవిలితి వీయఱవ బోడితలకు వలచితో
ధవళాక్షి వీనివ్రేలుం
జెవులకు వలచితివొ పిల్లసిగకు వలచితో. 91

ఆ. రమణి యితఁడు తిరువరంగంబెరయకోవె
లనుచు బిక్కర మెత్తినపుడె జనులు
వీఁడె దేవదేవివిటుఁ డన్నఁ దలవంచు
కొనఁగ వలసె నాకుఁ గువలయాక్షి. 92

ఆ. తొత్తుపేరఁ బెట్టి దోడుకుపేరను బెట్టి
పిల్లికూనపేరఁ బెట్టి యిల్లు
వెళ్ళ లే దటంచు మెల్లన ముదుగులు
పాఱ విడుచు చుండుఁ బాటఁ బాట. 93

ఉ. వేసరి యే మటన్న నిలు వెల్వడఁ జాలఁడు చేత నంటిమా
దాసరిబుట్టయుఁ గుందుక ధావళిధట్టియుఁ గాని కాన మో
కేసరిమధ్య నీప్రతిన గెల్చె నిఁక వ్వరిపాటి నొయ్య నీ
దాసరి నోసరింప వలదా సరివేశ్యలు నవ్వకుండఁగన్. 94

వ. అనినఁ దల్లి కాగణికామతల్లి యిట్లనియె. 95

క. పొది నవ్వయు నేనును బ
న్నిద మాడినకొస మితనిఁ దెచ్చితి నిఁక నా
కొదవపని దీఱె నిఁక నీ
కొదవమె యని పల్కఁ దల్లి కూఁతున కనియెన్. 96

ఆ. తెఱవ నేను నోరుఁ దెఱవ కుండఁగఁ గాక
చొరవ గొనుచు నిల్లు చొర వశంబె
పఱవఁ బొమ్ము టంట బగవటే నాకు నీ
యఱవఁ దోఁకఁ గోసి యఱవఁ జూతు. 97

క. ఇటు చూడు నాప్రతాపము
విటులం జోఁపెడుట నాదువిద్య మొదల నీ
వటుఁ డేమి బ్రాఁతి నాయా
ర్భటికిన్ భూతాలు బెదరి పాఱుచు నుండున్. 98

క. వెచ్చానకు లే దనఁగా
నిచ్చటికే తెంచి యాంతఁ డిచ్చిన మేలే
పచ్చినది లాగుకొనిమఱి
వొచ్చో యనిపింతు నిదియ నా మత మనుచున్. 99

సీ. పసపుఁ బిండియు నగపాలు గూర్చిన పూఁత
బొట్టుపైఁ జెందిరంపు బొట్టు పెట్టి
క్రొత్తకమ్ములతోడి కూనలమ్మపటంబుఁ
గట్టి విప్పుగా రెండు కట్లు గట్టి
మేలిమి పైడిపాగాల సంగతిని వర్తన
మాడు పెద్దపాదా లమర్చి
కప్పుపయ్యెద క్రిందుగా జాఱుచనుదోయి
పొరి బొజ్జకడుపుపైఁ బొరలఁ బెట్టి
విప్రనారాయణోచ్చాటవిధికి దేవ
దేవి యంపిన మంత్రశక్తియును బోలి
సోలుచును వచ్చె మధుమదాలోల విహ్వృతి
వివిధ మాయాప్రభూత యవ్వేశ్యమాత. 100

వ. ఇట్లు వచ్చి నిలిచి విప్రనారాయణుం గనుంగొని 101

ఉ. అల్లునియమ్మగారి కిపు డాఁకలి గాదొకొ యింటి కేమియుం
జిల్లర వెచ్చసచ్చములుఁ జీరలు నంపవు తోడి వేడ్క కాం
క్షెల్లను బండుగ న్దగవు లీయఁగఁ దాఁకి తలంప వీవు చేఁ
బెల్లుగ నొక్క మీఁక ధరఁ బిల్తురె వారసతు ల్విటావళిన్. 102

సీ. నీపట్టెతిమనుకొని నీతిరుచూర్ణంబు
గంతకు వెండిబాగారు గాను
నీవుట్టగోఁచియు నీకావి వేష్టము ల్వార
కాంతకుఁ బట్టుచీర గాను
నీముష్టికూడయు నీతులసిసరులు
వేశ్యకుఁ బంధుగువేఁట గాను
నీవేదశాస్త్రము ల్నిసంధ్య జపములు
లంజెసానికిఁ బంజులగిము గాను
నెట్ట నోపితివా యొప్ప టట్టె యుండు
పెట్టె కున్న విచ్చేయు పొదలకడ
మొదల రోయింటెలకు నోక్కముడు పెగాక
నీసదాచార మెయ్యది దాసరయ్య 103

✻ విప్రనారాయణుండు తన పువ్వులతోఁటకరుగుట ✻

వ. అని మఱియు ననేకప్రకారంబుల నవ్వేశ్యమాత కర్ణకఠోరంబు గా
నుచ్చాటవచనంబుల భర్జించిన నతండు. 104

గీ. వేశ్యమాతయు గతవయోవృద్ధ యైన
యిది సురాపాన మొనరించె నిట్టివేళఁ
గోఁతి కలు దాఁగి యుండెఁ దేలుకుట్టుభూత
మావహించినయట్టి స్వభావమరయఁ 105

ఉ. శుద్ధయుపాతురా లిది యశుద్ధపునోరున సిగ్గొకింత లే
శుద్ధలీలఁ జాలఁ బరుషోచ్ఛరణంబుల బూతు లాడెడుం

బుద్ధి గణింప నిల్వెడలి పోవుట కార్యము పోవకున్న నీ
వృద్ధపిశాచికి న్వలయు విత్తము నాఁడు యొసంగఁగల్గెనే. 106

క. రూక లఁటఁ గోక లఁట మఱి
యాకలి పోక లఁట గాజు లఁట యువిదాకు
న్నీయందుట తథ్యం బఁట
పోకుండుట నీతిగాదు బుద్ధిఁ దలంపన్. 107

వ. అని నిశ్చయించి. 108

చ. కరమున బ్రానికుండి యొకఁ గంబళి మానసమునందు శంకపైఁ
దిగిపఫుగూడయు న్గొని తపోయాపివాసము నిర్గమించి యె
వ్వారు దనఁ జూతురో యనుచు వాకిలియుం గడి నమ్రమస్తకుండై
యరిగె నతండు పంచశరునగ్నులమూటుకుఁ దొంటికెత్తుకున్. 109

వ. ఇట్లు చని యా దొక్క తిరుమాలఁబున నాసీనుండై యతఁడు తన
మనంబున. 110

చ. జనని ధనాశ నిట్టు విరసంబులు నన్నని వెళ్ళఁదోలుట
న్వింకమసుబిరా యొకంతయును వీను నెప్పుడు దేవదేవి యు
వ్విదిత మనోజ్ఞగేహినియు నపశ్యముఁ దల్లిపదల్చి నన్నుఁ బి
ల్వను దెలిఁ బుచ్చునో మదిఁ గలంకము మానుపఁ దానవచ్చునో.

వ. అని మఱియును. 112

క. ఆగతిఁ బ్రేమ గల్గిన
నాకతిలకంబు రాదె నా వెంటనె తే
దారీతి యింక శంబర
వైరిశిఁ దరించునట్టినల నెయ్యోదయా. 113

గీ. సతికిఁ బతికి సమానమై జరగ దేని
నిరయమున లేదు వలపంతనిగ్రహంబు
సతికిఁ బతికి సమానమై జరగనేని
స్వర్గమున లేదు వలపంత సౌఖ్య మెన్న. 114

చ. తలఁచిన నిద్రరాదు చలిదాఁకను మోసలఁబేర నెవ్వనిం
బిలిచిన గుండె జల్లుమనుఁ బేర్చు మనఃపరితాపవేదన
ల్నిలిచినచోట నిల్వ ధృతి నెక్కొన దక్కట రంగరంగ తా
వలచినయింతిఁ బాయుటగ వద్దనుమీ పగవారి కేనియుఁ. 115

ఉ. నున్ననిబాహుమూలములు నూత్నసుధారస మొల్కు పల్కులుం
దిన్ననిమేనుదీవయు మదించినసిబ్బెపుగబ్బిగుబ్బలు
న్సన్నులనవ్వు నెమ్మొగముఁ గన్నుఁ గట్టినయట్లు నాకు నెం
చున్నది నామతిభ్రమణమో మరుమాయయొ కొమ్మనైజమో 116

తే. లాలనముఁ జేసి మన్మథకేళి నేఁడు
కుసుమకోమలి యెవ్వనిఁ గూడునొక్కొ
యతఁడు దొలిజన్మమునను శ్రీహరిని బైఁడి
పుష్పములఁ బూజచేసిన పుణ్యతముఁడు. 117

గీ. అతివ వైష్ణవమతరహస్యమునఁ బాల
బరిచయముఁ గన్నయట్టిప్రసన్నురాలు
శూద్రసంపర్కమున కేలచొచ్చు మరల
సచ్చటికి నెంతప్రొద్దైన వచ్చుఁగాక. 118

మ. తతి నూర్లేఁబదు లెప్పుడు స్థనము చేకంగల్గి వర్తించువు
న్యాతపశ్శాలికిఁ గాక నిర్ధనునకు న్నాకేల సిద్ధించు నా
సతిసంపర్కము వక్రవిక్రమవిరాజద్రాజదోర్దండమం
డితసామ్రాజ్యవధూటి చేరఁ జనునే నిర్భాగ్యదామోదరున్. 119

క. ధనమూలము జగమంతయు
ధనవంతునిఁగాని వేశ్యతల్లి దరిద్రుం
దనకూఁతుఁ జేరనియదు
ధన మేడది దాని కోసఁగఁ దథ్యం బైనన్. 120

సీ. ముసిఁడిబ్రాఁకున సైతమును బండ్లు గల్పించి
చెఱకున కేల సృజింపఁడాయె

భూతిగడ్డకును సైతమును గంధ మొసరించి
కుందనంబున కేల కూర్పఁడాయె
బోలముతాళ్ళకు సైతమును బువ్వుఁ గల్పించి
శ్రీగంధమున కేల చేర్పఁడాయెఁ
బుట్టక్రోవుల సైతమును దేనె గలిగించి
గేదంగి కేల గల్గింపఁడాయె
ధర నిరక్షరకుక్షుల ధనులఁ జేసి
విద్య గలవారి నేల దుర్విధులఁ జేసె
బ్రహ్మనననేటి కతని నేర్పరిగ నెంచి
పుడమి వర్ణించుకవులఁ జెప్పెడిదిగాక. 121
ఆ. తమకు నేమి తప్పె తల కెత్తె రమకు లీ
యుర్విమనుజు లేమి యొసఁగరైరి
నింగి వారసతుల నిర్మాతృకలఁ జేసి
పుడమి మాతృభూతముల సృజించె. 122
క. నల్లి గలశయ్యనిద్రయుఁ
జిల్లి గలఘటంబునందుఁ జేర్చిననీరున్
దల్లి గలవేశ్యఁ దగిలిన
వల్లవుసుఖములును బోధిపల్లవసుఖముల్. 123
క. లతకూనలు జవ్వనమున
వితతంబుగ వార్ధకము ప్రవేశంబైనన్
శతకంచుకంబు లూడ్చిన
కృతకఫణుల్ వారసతులు కేవల మరయన్. 124
సీ. ధనముకొప్పెరదండఁ బెనుభూత ముస్నట్లు
గంగదరి మొసలి గాచినట్లు
రసకూపమున నంటి రాకట్టు గలయట్లు
మొగిలిపువ్వున ముండ్లు మొలచినట్లు

అమృతకుంభము నగ్ని యావరించినయట్లు
శ్రీగంధమునఁ బాము చేరినట్లు
తేనెతెట్టెకుఁ జుట్టు రా నీఁగ లున్నట్లు
పట్టెకంకటి నల్లి పట్టినట్లు
అవని వేశ్యలపేరి శ్రీయున్నలకును
దల్లులనియెడి విఘ్నాధిదైవతముల
విధి విచారము లేక యెవ్విధి సృజించె
వేశ్య రతిసౌఖ్య మెఱుఁగునే వేదగణుఁడు. 125

కం. లోలత విటుఁడై నందా
నేలా తల్లుల సృజించు నిటు వేశ్యలకున్
గీ లెఱుఁగక చెఱిచెను విధి
కూళయి గోడాండ్రిలు బిడ్డకుట్టే మెఱుఁగున్ 126

గీ. బ్రహ్మచర్యంబునను జాతిరాయ మొకనె
జలజముఖి మైత్రియును గో. సాగదయ్యె
వసుధఁ బదికిన నిన సుఖా వ్రతము చెడ్డ
సుఖము దక్క దటన్నవచోనియాంఘ్రి 127

గీ. ప్రాగ్భవంబునఁ జేసిన పాతకంబు
నతనుసంతాప మనుపేర ననుభవింపఁ
జేయుచున్నాఁడు శ్రీరంగశాయి వగవ
నేల కర్మక్షయం బౌట మేలు గాదె. 128

ఆ. శతభిషగ్వరుండు సకలౌషధీనాథుఁ
డమృతధాముఁ డిందిరాను జన్ముఁ
డట్టి రాజు రాజయక్ష్మచేఁ గృశియించుఁ
గర్మ మనుభవమునఁ గాక చెడునె. 129

మ. నిల దీయంగము రంగనాథ వర మే ని న్వేఁడెద న్మహా
సలిలాగ్ని శ్వసనాభ్రతత్త్వముల నాచంద్రార్కశ్య నెమ్మెనఁ దా

య్యలిఘూర్ణంబుల నింతి నేత్రములఁ గీరాలాప ప్రాణంబులన్
జలజాతేక్షణ మేనిలోఁ బయలన్ సాయుజ్య మొందింపవే. 130

విప్రనారాయణుఁ డాపన్నివారణకై శ్రీరంగమూర్తిని స్మరించుట.

వ. అని ప్రార్థించి యార్తత్రాణంబునకు హరిచరణ స్మరణం బశరణం
బని నిటలతటఘటితాంజలి యై యిట్లనియె. 131

ఆ. రంగ రంగనాథ రంగేశ రంగేంద్ర
రంగశాయి యో పురాణపురుష
నీకృపావిభూతి నీబంటుబంటుల
పాదధూళి మీఁదఁ బరఁగఁ జేయు 132

సీ. అక్షీణ కరుణాకటాక్ష వీక్షణ రమా
రక్షితాపాంగ సారంగవిభుని
బ్రగ్నిరుద్రఖాహారపశ్యంశో వారగరుగ్రథ
సాత్వభావ తురంగ విభుని
శమునీభవత్స హంసశిఖామణి ప్రభా
రాజిరాజత్తనూరంగ విభుని
బహుముఖబ్రహ్మాండ భాండ కాండాంతశ్చ
రాచరావళి బాహ్యారంగ విభుని
మానసంబునఁ దలఁచెద మన్మథ ప్ర
హరు సంతాపితాభీర చారు భీరు
బృందసహకేళి ధామ కళిందజాత
రంగ రంగద్విభుని శ్రీరంగవిభుని. 133

వ. అని వేఁడి తలంచిన. 134

సీ. శరణాగతావన స్ఫురణాసముల్ల
సత్కరుణాకటాక్షకింకరశుభుండు
కమలాకుచద్వయామలానులేప
కుంకుమాలాలితాంకవక్షో విభుండు

ప్రపదానిశాన తత్రిపదాననాధిపద్వి
పదానవాహితాధికవిభుండు
శతకోటి రవివిభాతతికోటివాసితక్షితి
కోటిమానవాధికప్రభుండు
శక్తిహీనత వేశ్యానురక్తిఁ బొరలు
భక్తవరితాప ముమప నుద్యుక్తుఁ డగుచు
రంగదాత్మాంఘ్రిన ర్తకీరంగదంత
రంగ వాంఛాప్రదాయి శ్రీరంగశాయి. 135

సీ. వెడఁదనెన్నుదుటిపై విదురాకువెళుపుతో
దిద్ది తీర్చినపట్టె తిరుమణియును
నామంపుఁబట్టెలనడుము శుద్ధసువర్ణ
వర్ణమై తనరుశ్రీచూర్ణరేఖ
కంబుకంఠమునఁ బాగరుహాక్షమణులతో
భాసిల్లెడుతులసిపూసపేర్లు
మెఱుఁగారుపోక్కిల మెలపుతోఁ
దాల్చినసవ్యాన మగునొంటిజన్నిదంబు
గ్రొత్తవెన్నాలిమరాఁజిఁ గీల్కొలిపినట్టి
పసపుఁ గౌపీనమును బచ్చబట్టతడుపు
నమరఁ జిన్నారిచిఱుతపాయమున మున్ను
జగతి బలి వేఁడినట్టివేషము ధరించి 136

క. సారమణిఖచిత మగు బం
గారపుఁ దనగిన్నె వారకామిని కొసఁగన్
శ్రీరంగ దివ్యధామ వి
హారుఁడు స్వాముమర్థచోరుఁడై కొనిపోయెన్. 137

శా. కల్యాణైకనిదాన దానవజనఘ్న ప్రాసనత్కారితా
త్రైల్యేంద్ర ప్రవితాన తానవయుత శ్రీపద్రజః పోషితా

హల్యాశాపనదీన దీనజనరక్షా శాహరోద్భూతకా
సల్యాగర్భ దావ దానవ కళాచార్యాన్వయగ్రామణీ. 138

క. బర్హితుంగమ జనకిన
మర్హా ధనుర్దళనయాభి యాత్రావేళా
నిర్హేతుక గౌతమముని
గార్హస్థ్య పదపాదకమల వినోదా. 139

మాలినీవృత్తము. ఉచితసుఖతరంగా యుద్ధధీరాంతరంగా
పదవిమలితరంగా భవ్యతేజోయుగంగా
విదితకపితురంగా విద్ధమాయాకురంగా
ప్రదరనిధినిషంగా భక్తభవానుషంగా. 140

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర
శ్రీరామచంద్రకరుణాతరంగితవైభవ సారంగనృసింహ
మంత్రిపుంగవతనూభవ పరిచితభగవద్భాగవతకైంకర్య
విధాన తిమ్మయాభిధాన ప్రణీతంబైన
వైజయంతీవిలాసం బనుమహాప్ర
బంధంబునందుఁ దృతీయా
శ్వాసము.

# వైజయంతీవిలాసము

అను

# విప్రనారాయణచరిత్రము.

## చతుర్థాశ్వాసము.

క. శ్రీత్రిభువన జీవస్తుతి
పాత్రావయవ ప్రసన్న భావవిరాజ
ద్గాత్రీ పరిచారికాధిక
చిత్రితమునిచిత్తధామ శ్రీరఘురామా. 1

వ. అవధరింపు మట్లు దేవదేవిగృహంబుఁ బ్రవేశించిన నతనిం గనుం
గొని యవ్వేశ్యమాత యిట్లనియె 2

ఆ ఎందునుండి వచ్చి తెవ్వరాయనప్ప పే
రెద్ది యిటకు రాఁ బనేమి యనిన
వేశ్యమాత కనియె విజన కాలత్రియా
కృతవటుండు శాంబరీవటుండు. 3

ఉ. ఓయలివేణి యిప్పురిని యుండుదు సన్న్యాసిఁ గాను విప్రనా
రాయణుకూర్మి శిష్యుఁడను రంగఁ డటందురు పేరు మీకు నేఁ
డాయన పంపినాఁ డొక యనర్ఘ్యసువస్తువు కొమ్ము యందుకొ
మ్మా యని గిన్నె నిచ్చె వెడమాయల వెల్లికి లంజెతల్లికిన్. 4

చ. సతతము బ్రహ్మరుద్రసురసంయమిముఖ్యుల నాత్మమాయ మో
హితులుగఁ జేయుసామి వెలయింతిని మోహితఁ జేయ లేక పా

కృతజనునట్లు తాను దనగిన్నె నొసెంగను బంటుకోన మై
మతఃరి వేశ్యమాత వెడమాయ లచేయులు విష్ణుమాయకున్. 5

వ. ఇట్లు గిన్నె నొసంగినఁ గైకొని ప్రమోదమానమానసమై యతని
సంభోగగృహంబునకుఁ దోడ్కొని చని నూత్నరత్నకంబళాస్తరణం
బున సుఖాసీనుం గావించి. 6

గీ. జాలవల్లికతోడ బాగాలుఁ జెల్ల
నాకులును గైదవల్లి గంధాక్షతములుఁ
గప్పురముఁ బైఁడి చెఱఁగుల దుప్పటియును
నెదుటఁ బెట్టిన నన్నియుఁ జిట్టు లనియె. 7

క. ఓ కామిని విడె మేటికి
మాకు సదా బ్రహ్మచారి మహిమ నిది మీరు
నాక్కోనఁగ రాదు మేమున్
గైకొనమ చిత్తంబె యనిన గామిని పలికెన్. 8

క. మీ పిల్ల కున్న మీయయ
గారికి నిం డసన నతండు గణికాంగికతో
వారికి నిచ్చుట మాకవ
చారము వారలును బ్రహ్మచారులు గారే. 9

వ. అనిన వేశ్యాంబ వటునకిట్లనియె 10

ఉ. మత్ప్రత వ్రాలె మూవసచు మార్మనలన్ జలికింపఁ బూని నీ
వెత్తితనాలు మాన వని నేడ్కెనిటు డేఁగ నింటనుండి దాఁ
జిత్తునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచి పోయె మీ
వెత్తియగారు మంచిగురువే కలిగెం జమ వెట్లు చెప్పనో. 11

చ. అలుకలు చాలు రమ్మనవమా యయగారిఁ దమమ్మ కింత బు
ల్పులకుఁ బనేమి తాఁ దొలఁగి పోయెనయప్పటినుండి పిల్ల యుం
బలుకదు మమ్ముఁ జూచి పెనుబందుగు చేయ దిదేటి కింటిలోఁ
గలహ మటంచుఁ బల్కె నలకైతవమానవతుండు దానితోన్. 11

క. నే రమ్మనిన న్వచ్చునె
మీ రలె పిలువఁ దగుఁ గాక మీయల్లునిఁ దో
తేరఁ దగువారిఁ బంపుఁడు
మీ రెఱుఁగనితగవు గలదె మేదినియందున్. 13

క. నావుడు నవ్వేశ్యాంబిక
యావటునిం జూచి పిలువ నంపఁ గదే మా
యావి యతఁ డింత సేయెడఁ
బోవునొ తా వేఱుఁగ మెటకుఁ బోదుమటన్నన్. 14

ఉ. ఏయెడ కేల పోవు నతఁ డెవ్వరికైనను జిక్కువాఁడె తా
నాయన మీకు నీవఱకు వచ్చినయప్పుడు దిద్ది దా సుఖో
పాయత నున్నవాఁడు శ్రుతిపాఠము సేయుచుఁ దోఁటలోన నే
మాయయు గారటంచు నలమాయలమారి చనెం దటాలునన్. 15

క. దయ యెటువంటిదొ రంగే
శయునకును దాసుపై నిజశ్రీపాద
ద్వయిఁ దద్వేశ్యాగారము
గయకంటెఁ బవిత్రితంబుగా నొనరించెన్. 16

గీ. అటుల వటుఁ డేగ నంత నక్కుటిలమతులు
పసిఁడిగిన్నియఁ జూచి యప్పాలు సేసి
దిట్టవస్తువు మసలఁ గన్గట్టునట్టి
రీతివలె నున్నయది దీనిరీతి యనుచు. 17

క. చెన్నారు పసిఁడిగిన్నియఁ
గన్నారం గని యు నమ్మక పరీక్షార్థం
బన్నారీమణులు వడది
సొన్నారిం బిలిచి తెచ్చి చూపించుటయున్. 18

గీ. అతఁడు నది చూచి దానిపై వితతమైన
శంఖచక్రాంకముల విలాసంబువలన

దేవధన మాట దెలిసియుఁ దెలియనట్లు
గిన్నె మేలైన దిద్ది పదార్థమన్న పసిఁడి 19

క. మీ వెలఁది కూడఁ బెట్టిన
రోవెలఁ జేయించుకొంటిరో మీ కెవరో
రోవాటున నిడిగో విటుల్
తా వెట్టిదో యనిన వేశ్యతల్లి యతనితోన్. 20

సీ. మా దేవదేవి సహోదరియును దాను
నిఖిలేశుఁ డగుచోళనృపతిఁ గాంచి
యాతనికడ గీతికావళుల్ వినిపించు
నవ్వేళ నొడబేహారి యొకఁడు
నృపతికి గిన్నెఁ గానుక చేసి పాడగన్న
సంగీతవిద్యాపరిసంగవేళ
వచ్చినదగుట న వ్వసుమతీనాథుఁడు
నుచితజ్ఞుఁడై మాకు నొసఁగెనదిన
[illegible] పటోకృతులకు నట్లు తప్పదనుచు
వాఁడు మెయికోని యేదాత యీఁడు మీకుఁ
గోరినపదార్థమని తాను వారిఁ బొగడి
బాహిరంబున నావశ్యతో హరుఁడు. 21

వ. తదనంతరంబ. 22

క. పీడము గంధముపిడి యా
నాడింధము ననిచి తజ్జనని సుతతో నో
చేడియ యున్నా ళ్ళెఱుఁగము
బోడఁడు బంగారుపెట్టెపోఁ బరికింపన్. 23

గీ. ఇంతబంగారుగిన్నియ సంతరించు
వాఁడు దీనికి జోడైన వైఁడిపళ్ళె

రంబు చిటిపొటిగిన్నెలు చెంబు సంత
రించకుండునొకో యమ్మ యెంచుకొమ్మ. 24

గీ. మండగుడిపేర నగరాన్యుండు నితని
తండ్రి లక్షాధికారి యాతండు గతించి
నట్టిసొమ్ములు గాంబోలు నట్టి వెన్ని
గలవొ యన్నియు నొయ్యనఁ గొనఁగ. 25

వ. అని యతని మగుడం బిలువం దలంచి. 26

విప్రనారాయణుం డొద్దెం వేశ్యమాత కావేరం బుచ్చుట.

క. శ్రీరంగిఁ బంపుదమొ మన
గారిం బంపుదమొ యుంబికం బుత్తమొ కా
వేరిం బంపుదమో య
ల్లారిం బంపుదమొ యని తలఁచి వారలలోన్. 27

క. ఆరయ సమయోచితవా
చారచనప్రౌఢి మిగుల నడిసన్నది కా
వేరియ కుంటెనపనిఁ గడ
దేరినయది పంపవలయు దీనిని యనుచున్. 28

సీ. గమకించు చమరివాలము లోనఁ గీలించి
యున్నరంబుగ నొరకొప్పు దిద్ది
నాభినామంబు నెన్నడుమునఁ గస్తురిరేఖ
మోనుగాఁ జాపట మోయఁ దీర్చి
తాటంకవలయమధ్యమునఁ జెందొవపువ్వు
లవతంసకములుగాను హత్తుకొల్పి
ముడుఁగుఁ జెంగావి పావడ మీఁద వెలిపట్టు
చీర కుచ్చెలు నేలఁ జీఱఁ గట్టి
మొలుఁగుఁదీఁగెయుఁ గ్రొద్దయుక్కలయుఁ బెట్టి
దండతాయెతులును సందిదండ లునిచి

కేలఁ గాజులు గాడ సరాలు దొడిగి
ప్రేమఁ గైసేసి యద్దాసిఁ బోవు చేసి. 29

వ. అప్పు డమ్ముద్దుసలి యిట్లనియె. 30

సీ. ఏమనవు కోపగించుకొం చిల్లు వెడలి
పొమ్మనిన నట్లు దాసిఁ బోటి పోయి
తోఁటలో నున్నవాఁడఁట బోటి నీవు
సమ్మతిలఁ బల్కి యతనిఁ దోడ్తెమ్మటన్న. 31

క. అమ్మాటకు నది యిట్లను
సమ్మతి కాకేమి పిలువ సమ్మతిగ దా
రమ్మనియుండేఁ జాలను
బమ్మఁకు నా వెంటఁ బెద్దపనుగున వచ్చుఁగా. 32

క వలపుఁ గలయంటుగానికిఁ
బిలుపే దేవేంద్రపదవి ప్రియురాలు దను
న్బిలిచె నను వార్త విన్నను
నిలిచిన దో నిలువ నేర్చునే నిముసంబుఁగా. 33

వ. అది యొంతపని యిప్పుడే తోడితెత్తునని చని యవ్విప్రనారాయ
ణుం గనుంగొని యిట్లనియె 34

గీ. డొంగవలె వచ్చి యిచ్చట డొంగినావ
దేమయా బావగారు పెద్దామె కోప
గించినందులకా బళా మంచివాఁడ
వేమ నందును ముసలాపె యేవివేకి. 35

ఆ. అప్పుడిల్లు వెడలి యటు వీధికై నీవు
పోవ దేవదేవి పొగిలి మిగులఁ
దల్లిఁ గోపగించి తమకిఁ బిల్వుమటంచు
నంపె నన్ను నీవు నంతలోన. 36

ఉ. ఎక్కడఁబోయితో యెఱుఁగ కేనుచు వెంటనెవచ్చి యప్పుడే
దిక్కున నిన్నుఁగానక మది న్వెఱగందుచుఁ దేవుఁడాన నీ
బిక్కఁగ మెత్తుచో నటనపల్లలవాడల నింతసేపు నీ
యిక్కువ లన్నియున్వెదకి యే నిటవచ్చితి లేచి రావయా 37

వ. అనిన నతం డిట్లనియె. 38

క. రమ్మనెనా మఱి యేమనెఁ
బిమ్మట నీయక్క నీకుఁ బెనుమాళ్ళా నే
యమ్మ నదల్చెనె యాబిడ
సమ్మతినే వచ్చినావొ సకియరొ చెపుమా 39

క. మీయక్క పిలువు మనెనో
మీయమ్మయుఁ బిలువుమనెనొ మృష లాడితివా
మీయక్కతోడు నికుఁగ
మీయప్పటిఁ దప్పదువు సుమీ కావేరీ. 40

క. అని మఱియుమఱియు నిట్లడి
గినమాటలె యడుగుఁ బ్రియసఖీవార్తల నూ
తనతం బునరుక్తముగా
వినునది కాముకులమదికి వేడుక గాదే. 41

శ్రీవిప్రనారాయణుఁడు మరల దేవదేవియింటికిం జనుట.

క. మధురములు సతులవలపులు
మధురంబులు సతులముద్దుమాటలు మిగులన్
మధురము తా వలచినసతి
మధురములు తదీయదూతిమాటలు మఱియున్. 42

వ. ఇవ్విధంబున శపథపూర్వకంబుగాఁ దన్ను నడిగిన నవ్వడుగునకు వినయసంభ్రమంబున గంభీరవాగ్విజృంభణంబుగా నాశంభళి యిట్లనియె. 43

క. మాయక్క పిలువుమనియెను
మాయమ్మయుఁ బిలువుమనెను మాయయ్యతోడే
మాయంబికమ్మయూ నీ
వే యింకఁ బదవ ర్యా యేమి వేగన బోరలన్. 44

వ. నావుడు నతండు తెంపున నంబున. 45

క. రమ్మనక పోదు తాత్ప
ర్యమ్మధికము దేవదేవి కగు నహజంబే
యమ్మనలి పేరజమ్మది
రమ్మనె నను మాట నమ్మరా దెప్పటికిన్. 46

ఆ ముసలిదాని మాట వెన నమ్మి పోరాదు
పోవకుండ రాదు దేవదేవి
రమ్మనంగ దీని కెమ్మెయినుండుఁ గా
ర్య మ్మటంచు సంశయమ్ము నొంది. 47

గీ. దైవయత్నము లేక చేందవు శుభాశు
భములు దైవంబు బరిహరింపంగ రాదు
ప్రాణి ప్రారబ్ధకర్మంబు దీసికేమి
కొంచ కైనట్లు గానిమ్మటంచుఁ జనియె 48

వ. ఇట్లు చనుదెంచిన యాతనిం గనుంగొని దేవదేవి యిట్లనియె. 49

ఉ. ఆమె మతేమి మంచి గుణవాయయగారవె యట్లు పోదురా
మాయలవానికి న్వలపు మాయ మటన్నది నిక్కమయ్యెము
న్యాయము యేమటన్న నగవై వినుచుందురు గానిపాటిగాఁ
జేయరు శాంతి దాల్చి గుణశీలురు మీరలు గంగఁ జెల్లునే. 50

క. నా పేరఁ బెట్టి నిన్నను
నీపేరం బెట్టి నన్ను నిష్ఠురములు వా
చాపరుషము లాడిన నే
లోపలి లాహిరి జనంబులోఁ జరియింతున్. 51

క. మొదలె సివవెట్టి యటుపై
ముదిమది వెనఁ దప్పి కోపమున నాడిన నీ
వది గురుతు చేసికొని యరు
గుదువా నేఁ గాక యాముమె గుబ్బెతా నీకున్. 52

వ. అని యిట్లు దేవదేవియారడించినఁ దనీ గాంబ చను దెంచి యిట్లనియె

ఆ. నవ్వు చేసికొంద్రు నామాట కలగరు
వృద్ధటంచుఁ బెద్ద పెద్దదొరలు
దేవరట్లమీరు శ్రీవైష్ణవులు మాయ
వజ్ఞమాట లెగ్గు పట్టఁ దగునె 54

వ. అని యివ్విధంబున వృద్ధపిశాచి యతిశాంతు గాఁ సాంత్వనవచ
నంబులు పలుకంగనుంగొని యతండంత రంగంబున నది యంత
యు దేవదేవికిఁ దనయం దనురక్తిగలుగుట నెఱింగి పుత్రిక నతిక్ర
మింపలేక ప్రియోక్తు లాడుటగా భావించుకొనియె. 55

క. కేవలవైత్యభ్రాంతుఁడు
భూవలయము దిరుగఁ గన్న పోలిక వశుఁడై
తావలచినట్టి వారికి
స్త్రీ వలచినయట్టులుండుఁ జిత్తమునకున్. 56

వ. అనంతరంబ. 57

గీ విటశిఖామణియైనయవ్వటుశిఖామ
ణికిని సంపెంగనూనిడు నెలఁత శిరసు
నంటుఁ గేల్దోయి తాళంబు లతిశయిల్ల
బోసితలమీఁదఁ దాండవం బాడుచుండ. 58

గీ. ఇవ్విధంబున శిర సంటి యంగమర్ద
నంబు గావించి మాషచూర్ణంబుఁ బ్రామి
మజ్జనం బార్చి చెంగావిమడుఁగు లిచ్చి
నామములు పెట్టుకొనఁ జేసి ప్రేమ నతని. 59

గీ. గంధకర్పూరకస్తూరికావిలేప
నాదుల నలంకృతునిఁ జేసి యవలఁ దాను
శిరసు మజ్జన మాడి నల్వురున వన్నె
దీర్చుకొని తన్మనోవాంఛ దీర్చె నంత. 60

బంగారుగిన్నె లేదని యర్చకులు జియ్యరున కెఱిఁగించుట.

మ. అట రంగేశ్వరునర్చకు ల్నియుత మానద్దేవు మధ్యాహ్నమ
ప్పటినై వేద్యము వేళ దేవళములో బంగారపుం గోర న
ప్పటిచోఁ గానక చంచలాత్ము లయి లో బల్మందసం బాదిగాఁ
దటసంస్థానము లెల్లఁ జూచి యటు పైఁ దత్పాత్రి లేకుండినన్. 61

గీ. వారలును దేవళపుటధికారి యైన
జియ్యగారికి విన్నవించిన నతండు
నదరిపడి లేచి మఱియును వెదకవలయు
ప ట్లరసియొందుఁ గానక పరితపించి. 62

క. గిన్నె యిట మున్ను దేవర
సన్నిధి నేఁ గంటి వింతజను లీలోన
కన్నపు దొంగలువచ్చిరె
మిన్నక యీగోనివారె మ్రింగి రటంచున్. 63

క. బడిపనులవారి గొల్లల
గుడినంబుల జంగవరుసఁ గొని చేకొలఁదిన్
బడిమారెఁ ద్రిదండంబున
నడమఁ గుడి న్నారసింహ మెత్తినరీతిన్. 64

గీ. ఇట్లు గోలాహలంబుగాఁ బెట్టఁ బెట్టి
వీఁక నందఱ నచట మొఱ్ఱోఁక చేసి
ముమ్ము మ్మైనయారివేరమ్ము మదికిఁ
బుట్టి యులిఁ డేగఁ దలవరికొట్టమునకు. 65

సీ. కొన ముక్కుపైనుండి కనుబొమ్మలకు వెళ్ళ
నాభినామంబు సన్నముగఁ దీర్చి
చెవిచెంత కొరగ వేసిన కోరసిగసందు
తెల్లచెంగులబట్ట వెళ్ళఁ గట్టి
అనుకువేళ్ళను గంధమును నాభినుండి
మూఁపులదాఁక బంగారు వ్రాఁతఁ బూసి
చెఱఁగుదిక్కునఁ దోఁక చెఱఁగు దూలఁగ
నీలికాసెచే హనుమంతుకాసె వేసి
తొడవుఁ గత్తులు గుదెలును గడల నొంటి
పోకవీడెము లమర మైతేకరముల
నొంటరులుగొల్వఁ దలవరి మంటపమున
నధివసించిన దండనాయకునిఁ గాంచి. 66

వ. తీర్థప్రసాదంబు లిచ్చిన నతండు ప్రత్యుద్ధానంబు చేసి యందు
కొని వేంచేసిన ప్రయోజనం బేమి యని యడిగిన నతం డిట్లు
నియె. 67

గీ. అవసరము లెల్ల ముగియు ననంతరమున
రాత్రి పవళించువేళ శ్రీరంగశాయి
యానవా లారగించు పదార్థవన్నె
బంగరపుగిన్నె పోయెను బట్టపగలు. 68

క. ఆసన్నత స్వామికి నిజ
దాసుఁడ వైనట్టినీవు తలవరివని యం
జ్ఞాసిద్ధిఁ జేయఁ గోవెల
లో సొమ్మిటు లైన నిన్ను లోకులు నగరే. 69

ఉ. పోనెడ లేదు గిన్నెఁ గొనిపోయిన ప్రుచ్చులు నూరు వెళ్ళకీ
లోనె యడఁగి యుంద్రు పురిలో వెదకింపుము చీఁకటిం బర

స్నానము సేయకుండ నీకు సన్నిధి మాకవరాహ్ణ కాలసే
వానియమముం బటన్నఁ దగువారలఁ బంపి యతండు చయ్యనన్. 70

గీ. ఊరఁ గల్గినయగసాలివారి నెల్ల
నింటివద్దికి నొండొరు నెఱుఁగకుండ
రేయిఁ బిలిపించి శ్రీరంగశాయిగిన్నెఁ
దస్కరుఁడు దీసినట్టివిధంబుఁ జెప్పి. 71

క. కంచును రాగియు నెండియుఁ
గాంచనమును మౌక్తికాదికము లగుమణులుం
బంచాణమువారిండ్లకుఁ
గొంచక కొనివత్తు రమ్ముకొనుటకుఁ జోరుల్. 72

క. అట్టియది మాకు నెవ్వఁడు
నెట్టన నెఱిఁగించు నాతనికి నిచ్చెద నేఁ
గట్టినయీముప్పటి నే
నెట్టియెడన్ బ్రియముర మతని నెన్నఁడుఁ జేయన్. 73

వ. ఇట్లు పట్టణంబునం గలలోహకారకుల కెల్లఁ బ్రత్యేకంబుగా రహ
స్యంబునం జెప్ప నట్టియెడ. 74

గీ. అందు వేశ్యాగృహంబున హైమపాత్రిఁ
గన్న యగసాలిబత్తుఁ డాగిన్నెనుద్ది
నేకతంబునఁ దలవరి కెఱుక చేసి
చనియె ఘనమైన మెచ్చుఁ గైకొని ముదమున. 75

వ. దానికిఁ బ్రమోదమానమానసుండై తలవరియు నమ్మరునాఁ డరు
ణోదయంబున. 76

సీ. చలదయఃపత్రికోజ్జ్వలదండకాండముల్
ఘల్లుఘల్లు మనుచు మ్రుంగలఁ జెలంగ
నునుపారఁ జికిలి చేసినవిచ్చుకత్తులు
తపనదీప్తులఁ దళతళ యనంగ

హనుమదాకృతులు వ్రాసినకంచుటరిగలు
జాళించురవళిచే డాలు మించ
పదరుఁగోత్రులమ్రోఁత కవరి నల్దిక్కుల
నార్తరావముల వాయసము లరుగ
ముందటను గంచుకొమ్ము మిన్నంది మొరయ
జారచోరులగుండియల్ జల్లనంగ
వెడలి కోలాహలంబుగా వేశవాటిఁ
జేరి యప్పట్టణముతలవారి గాంచె. 77

వ. అందు. 78

సీ. ఎఱమట్టిపూఁతచే మెఱుఁగారుగోడలఁ
బై క్రింద సున్నపుఁబట్టియలును
ద్వారబంధమున సిందూరంపుబొట్లును
గడపపైఁ బసపు నక్షత్రలచాలు
భిత్తిభాగమునఁ గ్రొన్నెత్తురుజిట్టలు
చూరుల మాంసంపుఁదోరణములు
తిన్నెపై నంబికాదేవిపాత్రంబులఁ
బూజ చేసినమద్యపూర్ణఘటము
గలిగి ఘనసారకస్తూరికానుగంధి
గంధపుష్పాక్షతార్చనబంధురాభి
నవకలశభాసిగృహదేవభవనసూచి
తేందిరం బైనయావేశ్యమందిరంబు. 79

దేవదేవియింట బంగారుగిన్నె దొరకుట.

వ. కని తదియబహిర్ద్వారప్రదేశంబునఁ దాను నిలిచి పరివారజననివహంబు నంతర్గృహంబు శోధింపం దగువారిఁ బనిచినంజనివారును. 80

క. అందులఁ దగినగృహంబుల
కందువ లన్నియును వెదకఁగా నొకచోటం

జందనపుమందనంబునఁ
గుందనపుంగోరఁ గాంచి కొని చని దానిన్. 81

క. తలవరిమొదుటం బెట్టిన
నలవేశ్యఁ దదీయమాత నగ్గిన్నియ జి
య్యాలకడకుం గొని చనఁగా
లలనామణితల్లి వారలకు నిట్లనియెన్. 82

క. ఇటు లేమి యెఱుఁగ మేమియు
విటుఁ డొక్కఁడు గిన్నె మాకు వేడుకతోఁ దా
నిట దెచ్చి యిచ్చి యింటను
విటుఁడై యున్నాఁడు దగ వివేకించవయా. 83

వ. అన విని యత్తలవరి యతనిం దోడితెం డని నిజభృత్యులం బనిచి
నం జని వారలు తదీయశయనాగారంబున నున్న యవ్విప్రనారా
యణుం గనుంగొని. 84

క. దండము దండ మిదెవ్వరు
తొండరడిప్పాడులు గిన్నెదొంగ రైనారో
రం డిట వేంచేయుం డిదె
దండ మిడ న్వచ్చినాఁడు తలవరి మీకున్. 85

తలవరి విప్రనారాయణుని గిన్నెతో జియ్యరు కప్పగించుట

క. అని బహువిధముల సోల్లుం
ఠనముల నాడుచును దొంగనాసామిని
గొబ్బున వేంచేయుం డనుచును
జని యతనిం జియ్యగారిసమ్ముఖమునకున్. 86

వ. తోడ్కొనిచని యత్తలవరి వారల నక్కనకపాత్రంబుతో జియ్యల
కొప్పించిన నతండు వేశ్యం గనుంగొని యగ్గిన్నియ మీకు నేక్రియం
జేరె నెఱింగింపు మనిన న వ్విప్రనారాయణుం జూపి యది యి
ట్లనియె. 87

సీ. ఈదాసరయ్య తా నేఁడాదినుండి
మా దేవదేవికి విటుఁడై వసించుఁ
దోఁటలో బిడమెత్తుచుఁ బ్రసాదము మన్న
వాని నింటికిఁ దెచ్చె వలపుచేత
నెదురు పెట్టెనుగాని యెఱుఁగ మీతనివంకఁ
బడెడుబియ్యము స్వయంపాకమునకు
నెన్నఁడు విడెమైన నియ్య వటంచును
నేఁను గోపించి యిల్లు వెడలి
పొమ్మనినఁ బోయి యొక చిన్నబమ్మచారి
చేత గిన్నియఁబుత్తెంచె నాతఁడితని
శిష్యుఁ డనియెఁ బరామరిసించుఁ డనిన
విప్రనారాయణుఁడు సభావితతి కనియె. 88

క. నా కెక్కడిశిష్యుఁడు నే
నేకాంగిని లెన్న తెలియుఁ డిది నిజమైనన్
శ్రీకాంతునిగిన్నియ నే
నీకాంతకుఁ దెచ్చియిచ్చు టిదియును నిజమే. 89

క. ఈమాటే గుఱిసేయుఁడి
యేమాటలకుం బనేమి యిఁక నాపుడు న
జ్జామాతమాటలకు వే
శ్యామాత సరోషచేతయై యిట్లనియెన్. 90

గీ. రంగఁ డనుపేరు నైత మెఱుఁగఁజెప్పి
యవ్వడుగు శిష్యుఁడను నేనటంచు వచ్చె
నతనిఁ గడు గట్టిచేసెను ననువుదొంగ
కేది గుఱి కల్లతో నిజ మెట్లుదోఁచు. 91

క. తనవంటిపిల్లసికయే
తనకుంబలెఁ దులసిపేర్లు తనవలెనే చా

దనతిరునామము రూపీ
తనివంటి దోకింత నలు పతం డరయంగన్. 92

చ. వడి నదలించినం బడుచువాఁడు భయంపడి యేడఁ జెప్పెనో
తోడిఁబడ నంచు నాని నిటఁ దోడ్కొని తేరక తాను వచ్చి యీ
గడునరిదాంగ మ న్మొరియుఁగ్రొత్తడు శిష్యుఁడు లేఁడటంచు మున్
గుడికడ దృష్టము ల్పలుక కోఁడాకశోధన దీని కెమ్మెయిన్ 93

చ. తెలుపల మే మెఱుంగుదు మె త్తెల్లని నల్లను బాలటండు మి
ట్లరయఁగ వేడ్కఁ గాఁడయి యుపాయమునం జెలికాని చే మముం
జెఱచెను బాయఁ బెట్టి యిలు చేర్చెను దేవరసొమ్ముఁ దెచ్చియీ
యఱవకువాఁడి యింతయురి యిమ్మని కానక మోసపోయితిన్. 94

క. అని యిట్లు దేవదేశిజ
నని వాక్యమ్ములును విప్రనారాయణుఁ డా
డినమాటలు విని విశ్వ
జ్జనముల సజ్జయ్య ధర్మసభఁ గూర్చించెన్. 95

వ. ఇట్లు గూడిన విద్వత్సభాజనులు గొందఱు విప్రనారాయణుం
గనుంగొని. 96

చ. వటుఁడవె యగ్రజన్ముఁడవె వైష్ణవుఁ డౌనవె తాను బ్రహ్మచా
రివటుఁడవె దేవతాధనము వేశ్యకు బ్రముచ్చిలి యిచ్చినాఁడవే
యిటువలె నౌను భ్రష్టుఁడు హరీ జగదీశ్వర రంగ రంగ యీ
కుటిలునిచేత వైష్ణవులకుం దలవంపులు చేసె దిక్కులన్. 97

మ. అభియాతు ల్బౌద్ధ లీమతంబునకు మాయావాదు లాత్మీయుదు
ర్వ్యభిచారం బది మేరువంత యిన మాయన్నిశ్చ లే దంద్రు పె
ల్లభియోగింపుదు రస్యదుష్కృతము గోరం తైనఁ గొండంతగాఁ
బ్రభువుల్ హాస్యరసప్రియు ల్మనల నీపా లైన మన్నింతురే. 98

వ. అని యిట్లు హరిదాసు లయిన శ్రీవైష్ణవజనంబులు మనంబుల
ఘనం బగుఖేదంబులొందుచుండ నన్యాల నితరమతంబులవా రతని
నుద్దేశించి. 99

ఉ. చోరుఁ డనంగ రా దొరులసొమ్ములు మ్రుచ్చిలినం బ్రసన్నునిన్
జారుఁ డనంగ రాదు పలుచం బరకాంతలఁ గూడ వీ డనా
చారుఁ డనంగఁ గూడ దనిశంబును వేశ్యలతో రమించినన్
బోరన మీరం లీతనికిఁ బూతుఁడు బ్రహ్మరథంబు వైష్ణవుల్. 100

వ. అని పొల్లుంతనము లాడు చుండి రాసమయంబున జియ్యరు సభా
సదుల కిట్లనియె.

గీ. పరఁగ దేవరసొమ్ము దేవరకుఁ జేరె
దొంగ యెటు వోయె నేమి యనంగఁ జెల్ల
దరసి శిక్షింపఁ కుండిన నాత్మ పదిల
పడదు గావున మ్రుచ్చు నేర్పఱుపవలయు. 102

— సభాసదులు విప్రనారాయణునకు శిక్ష విధించుట. —

వ. అని మఱియు వేశ్యాంబపలుకులును విప్రనారాయణ వాక్యంబు
లును సభాంతరంబున సవిస్తారంబుగా వారలకుం దెలిపి ధర్మంబు
లెట్లుండు ననిన వారలు దమలోన. 103

గీ. పెట్టలే దని తర్కించునట్టి విటుని
వేశ్యలూరక పిల్తురే విత్త మీక
హేమపాత్రికఁ జూచి కాకితనిపట్టి
నామములు చూచి పిలిపించినారె మరల. 104

క. ఏఁడాదిబట్టి వేడుక
కాఁడై యితఁ డింట నుండెఁ గాని యితరుఁ డే
వాఁడు న్లేఁ డని యీపూ
బోఁడి యనియె నితఁడు నట్లు పొందుగఁ జెప్పెన్. 105

క. ఈయర్థంబున గిన్నియ
నీయన యీవలయుఁ గాని యితరులకు వృథా
రోయిడఁ బనేమి యదవద
సేయక యిది ధర్మ మని వచింపుఁడు పెద్దల్ 106

గీ. ఎవ్వ రేనియుఁ గొనిపోయి యీర గిన్నె
నడిచి పోవదు వారింటికడకుఁ దాని
యొకలు గొనిపోయి యొసఁగఁ బ్రయోజనంబు
గలుగ దటుగాన నీతఁడీవల యుదీని 107

ఉ. కొంచక రేయును బవలు గోవెల కేఁతము పువ్వుదండ ల
ర్పించు నెపంబునం బ్బరిచరింపుచు నుండినటుండి యెయ్యె నే
పంచను బొంచి యర్చకులు పర్దఁ దొలంగిన సందు చూచి లం
కించఁగ నోపు నీపసిఁడికిన్నియ సంశయ మేల దీనికిన్. 108

వ. అని నిశ్చయించి యవ్విప్రనారాయణుఁ డెంతయుఁ జోరత్వం బాపా
దించి సభాసదులందఱు నేతత్వంబున నత్తెఱంగు జియ్య కెఱిం
గించిన విని యతండు దీనికిం దగుశాస్తి యెట్లుండు ననిన వార
లిట్లనిరి. 109

ఆ. ధనముఁ గొనుట యొండెఁ దలగొఱుగుట యొండె
నాలయంబు వెడల నడుచు టొండెఁ
గాని చంపఁ దగినకార్యంబుఁ జేసినఁ
జంపఁ దగదు విప్రజాతిఁ బతికి. 110

క. అని విజ్ఞానేశ్వరునివ
చన మున్నది గాన నట్టిశాస్తి యొకటి యీం
యన కొనరింపం దగు న
య్యనువునఁ జేయించి పంప నగు నొండెడకున్. 111

ఆ. ధనము నెరయ లేదు తల మున్నె గొఱిగించు
కొన్నవాఁడు గాన నున్నతలఁపు
లుడిగి సీమ వెడల నడచుటె శాస్త్రోక్త
శిక్ష యితని కట్ల సేయుఁ డనుచు 112

శా. ఈమాడ్కి న్నుడిజియ్యతోడ సభవా రేకోక్తిగా నాడఁగా
నామాటల్విని దీనసమ్మవదనుం డై విప్రనారాయణుం

డీమే నేటికి దొంగనై చనిన నన్నెవ్వారైన మన్నింతురే
సీమన్ సిద్ధము నాదు దేహము విసర్జింతు న్హరిప్రీతిగన్. 113

వ. అని యిట్లు తనుత్యాగంబునకుఁ గృతనిశ్చయుండై.

సీ. అరయు శీతాంశుసోదరియును నజుఁడును
వాలు నిల్లాలుఁ దొల్చూలు నగుచు
హరుఁడు నండజకులేశ్వరుఁడు సాగరుఁడును
దేహంబు వాహంబు గేహమగుచు
నరుఁడు కంసకులావరుఁడును మరుఁడును
మిత్రుండు శత్రుండు పుత్రుఁడగుచు
హేమంబు శిఖిపించదామంబు నామంబు
పొంబట్టుఁ దలచుట్టు బొట్టు నగుచు
కౌస్తుభమణివరంబు గంగాఘురంబు
కెంపుపతకంబు పాదంబు సొంపునగుచుఁ
వెలయు నేదేవుఁ డాదేవు నిలిపె నాత్మ
రంగనాథుఁ ద్రిలోకాంతరంగనాధు. 114

వ. ఆసమయంబున. 115

### శ్రీరంగనాథుడు సభకు విచ్చేయుట

సీ. నికటాక్షశశిభాను లొకట సహస్రమా
కరముల శంఖచక్రములు మెఱయ
శ్రీకాంత వక్షస్థలీకౌస్తుభంబున
బంగారుప్రతిమ నాఁ బ్రతిఫలింప
ఛత్రాయమాన శేషఫణామణిప్రభ
దిననాథదీప్తులఁ బొనుగుపఱుప
వాయుభక్షణమునీశ్వరులు సురలు నంఘ్రి
సరసిజంబులకును శిరసు లొగ్గ

వాసవానలయమదైత్యవరుణవాయు
వైశ్రవణశర్వగీర్వాణవరులు గొలువఁ
గరుణఁ బ్రత్యక్షమయ్యె భక్తవ్రజాంత
రంగవాంఛాప్రదాయి శ్రీరంగశాయి 116

సీ. రభటిల్లుదివ్యదుందుభినినాదంబులు
గంభీరగరావిజృంభణముగ
నటియించునప్సరఃకుటిలాలకావళి
పరిచురవిద్యుల్లతానిచయముగను
పరిసరించుదేవతావిసరరత్నవిభూష
లమరేంద్రచాపవిభ్రమములుగను
వడిఁ రాలుపూఁదేనెజడివానసోనలు
ధారాళధారాంబులూరముగను
విపినారాయణాత్మభూమిప్రవృద్ధ
వేదనాగ్రీష్మసంతాపనోదనముగ
మెలఁగునంబరచరులను మేఘతతులు
గురిసె నప్పుడు మందారకుసుమవృష్టి. 117

వ. అంత న వ్విపినారాయణుం డాదినారాయణదివ్యమంగళవిగ్రహంబు లోచనానందంబుగా సందర్శించి రోమాంచకంచుకితసర్వాంగుండై సాష్టాంగదండప్రణామం బాచరించి కేలుదోయి ఫాలభాగంబునం గీలించి. 118

సీ. సతతక్రియాశిఖాచరణాయ శరణాయ
పావనాయ సురాధిపావనాయ
హరిదశ్వరజనీచరాక్షాయ రక్షాయ
శంకరాయ నిజాప్తశంకరాయ
సనకాదిహృదయరంజనకాయ జనకాయ
నాయకాయ గిరీశసాయకాయ

హేలాశయనశార్ఙ్గవేశాయ యీశాయ
కారణాయ సదాఘవారణాయ
దేవ రంగేశ తే నమస్తే నమోస్తు
దేవ మాం పాహి ప హే త్వ మేవ శరణ
మన్యదైవం వినా త్వా మహం నవేద్మి
సర్వసాక్షీభవాన్ నమస్త మపివేత్సి. 119

క. కుధరధనుర్ధరముఖ్యాని
బుధరాజస్తుత్య మిమ్ముఁబొగడ నవిద్యా
త్మధరుఁడ నసమర్థుఁడ నే
నధరస్పందన మొనర్ప నఖిలాధీశా. 120

క. నావయిని దేవతావి
త్తాపహరణనింద పాపిష్ఠమైనది దీనిం
బాపి విమలాత్ముఁ జేయు ద
యాపర లక్ష్మీశ త్రిభువనైకనివేశా. 121

వ. అనిన నద్దేవుండు కోవెలపారుపత్తెంబున నధికారి యైన జియ్యరున కిట్లనియె. 122

క. లీలావినోదమునకై
యీలాగున నేను వీరి నిరువుర రతిరా
ట్కేలిం గూర్చితి మద్వన
మాలిక యితఁ డప్సరఃప్రమద యీసతియున్. 123

క. కోవెల నుండఁగఁ గైకొని
యీవెలఁదికి గిన్నె నేన యిచ్చితి నది గై
కో వచ్చునె మరలఁగ నా
యీవికిఁ దిరు గెందుఁ గలదె యెప్పటికైనన్. 124

వ. అని యానతిచ్చి సకలజనులు గనుంగొన నయ్యాదినారాయణుండు
విప్రనారాయణు శరీరంబునఁ బ్రవేశించె నందుల నాశ్చర్యధుర్యు
లై యఖిలజనంబు లత్యంతభయభక్తివినయసంభ్రమంబు
లం బునఃపునరభివందనంబు లాచరించి రంత. 125

గీ. బ్రహ్మసభ యెల్ల భక్తి నప్పరమవైష్ణ
వోత్తముని బ్రహ్మరథమున నునిచి పట్ట
ణమున కేగించి రధికసంభ్రమము మీఱ
జియ్య ముందఃశిఖోమ్మునఁ జేరి మోప 126

గీ. ఇవ్విధంబునఁ బట్టణం బేఁగి రఁగ
ధాముని సన్నిధి కరిగి యతండు దండ
వత్ప్రణామంబు లిడి తిరువాయిమొడివ్రి
బంధసూక్తుల వినుతు లర్పణ మొనర్చి. 127

శా. ఆరూఢాత్మవయోమదాంధతను శంకాతంకముల్ లేక స్వే
చ్ఛాకృతి న్గడు నేనొనర్చినయనాచారంబు లోఁగొంటి నీ
కారుణ్యంబున కేది మేర యని వక్కాణింతు రంగేశ యో
శ్రీరంగేశ్వర శాశ్వతశ్రుతిశిరస్సింహాసనాధీశ్వరా. 128

శా. శ్రీరంగత్కుచకుంభపాళి శిఖరోచిర్మండలిన్ దుగ్ధపా
థోరాశిన్ దులసీవనంబునఁ బ్రదీపద్యోతిన్ బలెన్ మన్మనో
గారాప్తి న్వసియించి సంసరణదుఃఖంబు న్నివారింపు మో
శ్రీరంగేశ్వర శాశ్వతశ్రుతిశిరస్సింహాసనాధీశ్వరా. 129

వ. అనుచు సన్నుతించినఁ బునఃప్రసన్నుండై యతండు కోరినయట్ల
యొసంగి యద్దేవదేవుం డిట్లనియె. 130

క. వనజభవవంశవర్ధన
ఘన మగునీపుష్పమాలికాకైంకర్యం
బున నీకుఁ గల్గు సంతత
మును మత్సామీప్యపదవి ముల్లోకములన్. 131

౧. వసుమతి న్నామకగోపికాజనరతి వ్యాపార మేలిల వే
దశమంబై వెలసెం దదీయసరణిం ద్వత్పుణ్యచారిత్రముల్
దెసలం బ్రస్తుతి కెక్కె దీని వినవే విప్పించిన న్వాసిరల్
రసనం బేర్కొనఁ గన్న వారలకు మదాశీర్వాదంబు నేనిచ్చెదన్. 132

శ్రీరంగనాథుఁడు విప్రనారాయణున కాళ్వారునామమిచ్చుట.

గీ. అనఘ తొండరడిప్పొడియనఁగఁ బరఁగు
నీకు నాళ్వారిపేరు నేఁ గాక యనియె
నతఁడు తొండరడిప్పొడియాళువార
లనఁగఁ బ్రఖ్యాతిఁ జెలువొందె నవనియందు. 133

గీ. జియ్యరును దేవదేవికి నెయ్య మెసఁగ
విహితవస్త్రాభరణ సమన్వితముగాఁగఁ
గనకపాత్రి నమర్పించి ఘనపుటయును
న త్తలిరుఁబోఁడియు విరక్తచి త్తయగుచు. 134

క. పెరుమాళ్ళకు నాగిన్నియ
యిరుమడుగులపసిఁడి గాన్క యిడి తన కదియే
తిరువారాధనగాఁ గొని
సిరివరు రంగేశ్వరుని భజింపుచు నుండెన్. 135

ఉ. న్యాయగుణప్రదీపన వనచ్ఛవిలజ్జిత భారతీభవా
వ్యాయతనవ్యదేహ చరణాబ్జకృతారిత తద్విదేహ య
త్యాయతబాహుదండ విహితాహవచండ సుబాహుదండ గా
ధేయమఖాధ్వరక్షణ సుధీజనబోధన యాధ్వరక్షణా. 136

క. దశరథరాజపురాజ
న్మశతకృతాగణ్య పుణ్యమందార ఫలా
స్వశరీర చావటంకా
కశరద్గజరాజి తేందర్రి రాజమృగేంద్రా. 137